

ధర్మంచండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

నవంబర్ 16 నుండి 20 వరకు జరగనున్న కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దర్గా పెద్దలు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను మంగళవారం కలిసి దర్గా ముతావల్లి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ ఆహ్వాన పత్రిక అందిస్తున్న చిత్రం

-అమరావతి,అక్టోబరు 15 (వార్తాప్రభ) :

సంపుటి : 23 | సంచిక : 202 | ది. 16-10-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు

● 'జాబ్ ఫస్ట్' థీమ్‌తో ఏపీ సర్కార్ ముందడుగు ● 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు ● ఏపీ కేబినెట్ ముందుకు 6 కొత్తపాలసీలు ?

అమరావతి, అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఏపీ సర్కార్? నూతన పాలసీలు మంత్రివర్గ సమావేశంలో చర్చకు రానున్నాయి. రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంపై బుధవారం జరిగే మంత్రివర్గం చర్చించనుంది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త పారిశ్రామిక పాలసీని రూపొందించింది. రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా ప్రణాళిక రూపొందించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా నూతన విధానాన్ని రూపొందించారు. మొత్తం 10 శాఖల్లో నూతన పాలసీలను అధికారులు సిద్ధం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమీక్షలతో పలు శాఖల్లో నూతన విధానాలపై కసరత్తు కొలిక్కి వచ్చింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రక్రియను అమల్లోకి తెచ్చేలా కొత్త పాలసీల రూపకల్పన చేశారు. జాబ్ ఫస్ట్ (ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యం) అనే ముఖ్య లక్ష్యంతో ప్రభుత్వం పాలసీలను సిద్ధం చేసింది. పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, పొరుగు రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలతో నూతన పాలసీలు రూపొందించారు. బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశం ముందుకు దాదాపు 6 ప్రభుత్వ నూతన పాలసీలు వచ్చే అవకాశం ఉంది. ఇండస్ట్రియల్? డెవలప్ మెంట్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులు తదితర పాలసీలు క్యాబినెట్ ముందుకు తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ముందుగా ఇన్వెస్ట్ మెంట్స్? పెట్టిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇవ్వాలని పారిశ్రామిక పాలసీలో పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇండస్ట్రియల్? ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో కసరత్తు చేశారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్?తో సూక్ష్మ, చిన్న & మధ్య తరహా పరిశ్రమల విధానాన్ని (ఎంఎస్ఎంఈ పాలసీ) ఏపీ ప్రభుత్వం తీసుకువస్తోంది. విద్యుత్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉండేలా క్లీన్ ఎనర్జీ విధానాన్ని రూపొందించారు.

వైన్ షాపు వదిలేస్తే కోటి రూపాయలు ఇస్తాం..
మద్యం సిండికెట్ బంపరాఫర్!

ఏపీలో కొత్తగా వైన్ షాపు టెండర్ దక్కించుకున్న వారికి కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి. నిన్న నిర్వహించిన లాటరీలో వైన్ షాపు లైసెన్స్‌లు దక్కించుకున్న వారికి మద్యం సిండికేట్‌తో పాటు పలువురు రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. ఏపీలో కొత్తగా వైన్ షాపు టెండర్ దక్కించుకున్న వారికి కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి. నిన్న నిర్వహించిన లాటరీలో వైన్ షాపు లైసెన్స్‌లు దక్కించుకున్న వారికి మద్యం సిండికేట్‌తో పాటు పలువురు రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి.

విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : సిండికేట్ నుంచి కాకుండా వ్యక్తిగతంగా లైసెన్స్‌లు దక్కించుకున్న వారిని టార్గెట్ చేసి తో బేరసారాలకు దిగారు. మీరు మద్యం వ్యాపారం చేయలేరు.. గుడ్ విల్ కింద నెలకు ఇంత ఇస్తాం.. మీ లైసెన్స్‌ను వదిలేయండి అంటూ ఆఫర్లు ఇచ్చారు. మద్యం దుకాణం నిర్వహించాలంటే రూ.40 లక్షల దాకా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే తమకు లైసెన్స్‌ను అప్పగిస్తే కోటి రూపాయల నుంచి రూ.1.2 కోట్ల వరకు నగదు ఇస్తామని మద్యం సిండికెట్‌బంపరాఫర్లు ఇస్తున్నాయి. విజయవాడలో అయితే ఒక్కో దుకాణానికి రూ. కోటి చొప్పున ఇస్తామని.. అదే గుంటూరులో రూ.85 లక్షల దాకా చెల్లిస్తామని ఆఫర్లు ఇచ్చాయి. ఇంకొన్ని చోట్ల అయితే లైసెన్స్‌లు అప్పగిస్తే డబ్బులతో పాటు పెట్టుబడి లేకుండానే గుడ్ విల్ కింద నెలకు రూ.15 వరకు ఇస్తామని మభ్యపెడుతున్నారు. మద్యం సిండికెట్‌తో రాజకీయ నాయకులు కూడా చేతులు కలిపి వైన్ షాపు లైసెన్సులు దక్కించుకున్న వారిపై వేధింపులకు పాల్పడుతున్నారు. తాము చెప్పిన దానికి ఒప్పుకోని వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. లైసెన్స్‌లు ఇవ్వకపోతే ఎటువంటి పెట్టుబడి లేకుండా తమకు 20 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు వాటా ఇవ్వకపోతే తమ నియోజకవర్గ పరిధిలో వ్యాపారాలు ఎలా చేస్తారో చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. తమ అనుచరులను పంపించి మరీ వార్నింగ్‌లు ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండగా పల్నాడు, విశాఖపట్నం, కర్నూలు, అనంతపురం, విజయవాడ, గుంటూరు, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ జిల్లాల్లో ఇది ఎక్కువగా కనిపించింది.

బంగాళాఖాతంలో మరో 24 గంటల్లో వాయుగుండం

● విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా

అమరావతి, అక్టోబరు 15 (వార్తాప్రభ) : దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తుందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో రానున్న మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించిందని, ఇది రాగల 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొన్నారు.పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించిందని సిసోడియా వివరించారు. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించారు. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, మరోవైపు నైరుతి రుతుపవనాలు మంగళవారంతో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయన్నారు. ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా వెల్లడించారు. మరోవైపు మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనితకు సిసోడియా పరిస్థితిని వివరించారు. సిసోడియా అనుక్షణం పరిస్థితిని పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్స్ కు అవసరమైన ఆదేశాలు ఇస్తూ వస్తున్నారు.

మందుబాబులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన చంద్రబాబు సర్కార్!

విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్త మద్యం షాప్ ల లాటరీ పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. ప్రస్తుతానికి షాపుల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది. కొత్త మద్యం షాపుల్లో అమ్మకాలు కూడా రేపటి నుండి ప్రారంభం కానున్నాయి.

లిక్కర్ పై డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెస్.. ఈ క్రమంలో గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఉన్న లిక్కర్ బ్రాండ్లను మళ్లీ మార్కెట్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇక ఇదే సమయంలో ఏపీలో మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. మద్యంపై డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెస్ విధిస్తూ జీవోను జారీ చేసింది. లిక్కర్ పై రెండు శాతం సెస్ విధించింది. మద్యం ల్యాండెడ్ రేట్లపైన సెస్ విధించేలాగా ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సెస్ ద్వారా వచ్చిన నిధులు అందుకే.. ఈ సెస్ ద్వారా సుమారు 100 కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ సెస్ ద్వారా సమీకరించిన నిధులను డ్రగ్స్ నియంత్రణకు, రిహాబిలిటేషన్ సెంటర్లకు ప్రభుత్వం వినియోగించే ఆలోచనలో ఉంది. ఇదిలా ఉంటే నిన్న లాటరీ విధానం ద్వారా మద్యం షాపులను ప్రభుత్వం కేటాయించింది. రేపటి నుంచి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ అమల్లోకి రానుంది.

అదనపు ప్రివిలేజ్ ఫీజు క్రింద మరో నిర్ణయం.. తాజాగా ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అదనపు ప్రివిలేజ్ ఫీజ్ క్రింద చిల్లర కాకుండా తదుపరి 10రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. అంటే మద్యం బాటిల్ ఎంఆర్పి ధర 150.50పైసలు గనుక ఉంటే దానిని 160 రూపాయలకు పెంచేలా అదనంగా ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది. అంతేకాదు విదేశీ మద్యం బాటిల్స్ పైన కూడా అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద ఎంఆర్పి ధరలో చిల్లర కాకుండా తదుపరి 10రూపాయలకు పెంచింది ఏపీ ప్రభుత్వం.

మద్యం షాపులలో డిజిటల్ పేమెంట్ విధానం.. ఇక గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్ లకు గండిపడగా, కూటమి ప్రభుత్వం మళ్లీ డిజిటల్ పేమెంట్ లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిటల్ పేమెంట్లు రాష్ట్ర వ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని మద్యం అమ్మకాలలో అవలంబించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. అక్టోబర్ 16వ తేదీ నుండి నూతన మద్యం పాలసీ అమలులోకి రానున్న నేపథ్యంలో డిజిటల్ చెల్లింపుల ద్వారా లిక్కర్ బిజినెస్ జరగబోతుంది.

ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

● స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారం ఈడీ దర్యాప్తు ● సీమెన్స్ సంస్థ ఆస్తుల అటాచ్ ● ఢిల్లీ, ముంబయి, పుణే నగరాల్లోని ఆస్తుల అటాచ్

అమరావతి, అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.23.54 కోట్ల మేర ఆస్తులు అటాచ్ చేసినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు ప్రకటించింది. ఢిల్లీ, పుణే, ముంబయి నగరాల్లోని సీమెన్స్ సంస్థ ఆస్తులు అటాచ్ చేసినట్లు ఈడీ వెల్లడించింది. అటాచ్ చేసిన ఆస్తుల్లో స్థిర, చరాస్తులు ఉన్నాయి. ఏపీ సీఐడీ కేసు ఆధారంగా స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో ఈడీ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో నకిలీ ఇన్ వాయిస్ లతో వస్తువులు కొనుగోలు చేసినట్టు, నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్టు తెలుస్తోంది. డీటీసీఎల్ ఎండీ ఖాన్విల్కర్, సీమెన్స్ మాజీ ఎండీ సుమన్ బోస్, ముకుల్ చంద్ ల ఆస్తులను కూడా అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ కేసులోనే ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో జైలుకు వెళ్లారు. ఆయనను సీఐడీ అరెస్ట్ చేయడంతో 53 రోజులు జైల్లో ఉన్నారు.

గ్రామసభల్లో చేసిన తీర్మానాలు "పల్లె పండుగ" కార్యక్రమంలో అమలు

● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

● రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడ్డ ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్న మంత్రి దుర్గేష్

నిడదవోలు,అక్టోబరు 15 (వార్తాప్రభ) : గ్రామసభల్లో చేసిన తీర్మానాలు "పల్లె పండుగ" కార్యక్రమంలో అమలు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ దాదాపు రూ.3 కోట్ల విలువైన 50కి పైగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా విజ్జేశ్వరంలో రూ.35.15 లక్షలతో 10 పనులు, కలవచర్లలో రూ. 26.35 లక్షలతో 3 పనులు, జీడిగుంటలో రూ.18.25 లక్షలతో 3 పనులు, కోరుపల్లిలో రూ. 32 లక్షలతో 15 పనులు, పెండ్యాలలో రూ. 36.31 లక్షలతో 6 పనులు, మునిపల్లిలో రూ. 19.36 లక్షలతో 3 పనులు, శెట్టిపేటలో రూ.35.26 లక్షలతో 4 పనులు, తాళ్లపాలెంలో రూ.25.76 లక్షలతో 5 పనులు, ఉండ్రాజవరం మండలంలోని వెలివెన్నులో రూ. 54.20 లక్షలతో 9 పనులకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు.

ముసునూరు మండలంలో పల్లెపండుగ ఉత్సవం..

● రూ. 82.25 లక్షల వ్యయంతో చేపట్టిన 16 సిసి రోడ్లకు శంఖుస్థాపన...

● గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం...

● రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి...

ముసునూరు/ఏలూరు, అక్టోబరు 15 (వార్తాప్రభ) : జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసేందుకు 2ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం ముసునూరు మండలంలోని నాలుగు గ్రామాల్లో 16 పనులకు యంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు కింద రూ. 82.25 లక్షలు వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్ల పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆయా గ్రామాల్లో శంఖుస్థాపన చేశారు. వీటిలో అక్కిరెడ్డిగూడెం గ్రామంలో రూ. 15.50 లక్షలతో 5 సిసి రోడ్లకు, సూరేపల్లి గ్రామంలో రూ. 16 లక్షలతో 3 సిసి రోడ్లకు, లోపూడి గ్రామంలో రూ. 21 లక్షలతో 1 సిసి రోడ్డుకు, చెక్కపల్లి గ్రామంలో రూ. 29.75 లక్షలతో 7 సిసి రోడ్లకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో పెన్షన్ల కింద 4 వేల రూపాయలు ఒకటవ తేదీనే అందించడం జరుగుతున్నదన్నారు. . గత ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ. 1600 వందల కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు మేజరు సాగునీటి ప్రాజెక్టులలో చింతలపూడి ఎత్తిపోతుల పథకం ఒకటని, రాబోయే రోజుల్లో ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను కాల్వలగుండా పంపే ఏర్పాటును చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పూర్తినమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మీరుఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఐదేళ్లలో అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొండా దుర్గాభవాని, జెడ్పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్, యంపిడివో జి. రాణి, తహశీల్దారు పురుషోత్తమశర్మ, పంచాయితీరాజ్ డిఇ కమలకిషోర్, ఎఇ ఆర్. దుర్గాప్రసాద్, ఎపివో రోజ్ లీలా, గ్రామ సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఓ వైపు ఎండ.. మరోవైపు వాన

● వాహనదారులకు తప్పని తిప్పలు ● హైదరాబాద్‌లో పలు చోట్లు వర్షం -ఈదురగాలులతో

కూడిన వాన - ఇబ్బందులు పడిన వాహనదారులు

హైదరాబాద్, అక్టోబరు 15 (వార్తాప్రభ) : చక్రవాతపు ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు పడుతున్నాయి. రాజధాని హైదరాబాద్?లో ఉదయం నుంచి పలుచోట్ల వర్షం కురుస్తోంది. ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్ ప్రాంతాల్లో వాన జోరందుకుంది. అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయణగూడలోనూ వర్షం పడుతోంది. సూరారం, సుచిత్ర, కొంపల్లి, జీడిమెట్ల, బాలానగర్, జగద్గిరిగుట్ట పరిధిలో చిరు జల్లులు పడుతున్నాయి.

రోడ్లు జలమయం : హైదరాబాద్‌లో ఉదయం నుంచి కురిస్తున్న వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి ఉదయం స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, లక్డీకాపుల్, ట్యాంక్‌బండ్, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమ య్యాయి. గచ్చిబౌలి, మాదాపూర్?లోనూ వర్షం పడుతోంది. కాసేపు వాన, మరికాసేపు ఎండతో నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. దసరా సెలవుల అనంతరం ఇవాల్టి నుంచే స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభమయ్యాయి. పండుగ కోసం సొంతూరుకు వెళ్లిన వారు హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఈ రద్దీకి తోడు వర్షం వలన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల రోడ్లపై వాన నీరు నిలిచిపోయి వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. మరోవైపు జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లపై వర్షపునీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో రెండు రోజుల పాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. చక్రవాతపు ఆవర్తనం ఒకటి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుండి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకు కేంద్రీకృతమైంది. ఈ ప్రభావంతోనే తెలంగాణ అంతటా వర్షాలు కురుస్తున్నట్లు తెలిపింది. మంగళవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్‌తో పాటు నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

వార్తాప్రభ - పంచాంగం

16-10-2024 బుధవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చతుర్దశి రా.8.41 వరకు
నక్షత్రం : ఉత్తరాభాద్ర సా.7.18 వరకు
వర్జ్యం : ఉ.6.37 నుండి 8.01 వరకు తె.5.49 లగా
దుర్ముహూర్తం : ప. 11.25 నుండి 12.12 వరకు
రాహుకాలం : మ.11.48 నుండి 1.16 వరకు
మంచి సమయం : మ. 12.50 నుండి 2.00 వరకు
సూర్యోదయం : 5.57 కి
సూర్యాస్తమయం : 5.39 కి

పంగిడి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

మైలవరం,అక్టోబరు 15 (వార్తాప్రభ) : మండలంలోని పొందుగల గ్రామ శివారు పంగిడి చెరువు ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. 'పల్లెపండుగ' కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే పొందుగల గ్రామానికి విచ్చేశారు.గత నెలలో సంభవించిన తుఫాన్ తో పంగిడి చెరువు కు వరద ఉధృతి పెరగటంతో చెరువు కరకట్ట తెగిపోయిన విషయాన్ని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువె ళ్లారు.నాయకుల అభ్యర్థన మే రకు ఎమ్మెల్యే పంగిడి చెరువు ను సందర్శిం చారు.చెరువు కు పడిన గండిని పూడ్చి న విధానాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పరిశీలించారు. చెరువు ను అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు చేపడతామ న్నారు.ఎమ్మెల్యే వెంట మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్

అక్కల రామ్మోహనరావు (గాంధీ),ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు.

జి.కొండూరులో డిస్లెక్సియా అవేర్నెస్ ర్యాలీ

జి.కొండూరు,అక్టోబరు 15 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన జి కొండూరు గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి-1 పి.వి. నరసింహారావు ,మండల విద్యాశాఖ అధికారి-2 యమ్.వీరా స్వామి పర్యవేక్షణలో మంగళవార డిస్లేక్సియా అవేర్నెస్ మంత్ కార్యక్రమంలో భాగంగా పురవీధులలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ డిస్లేక్సియా అంటే వ్యాధి కాదనీ, చదవడం, గుర్తుంచుకోవడంలో ఎదురయ్యే సమస్యలు అని అన్నారు. డిస్లేక్సియా అంటే అభ్యసన వైకల్యం అనీ, డిస్లేక్సియా ఉన్న వ్యక్తులకు సహకారం అందిస్తే ఏదైనా నేర్చుకోవడా నికి కష్టపడతారన్నారు.ఇది పాఠశాల స్థాయిలోనే నిర్ధారణ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీలత,ఏపిఎంపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వి.నరసింహారా వు, ప్రత్యేకఉపాధ్యాయులు సిహెచ్.రత్నకుమారి, యమ్.రాజు, యమ్.అరుణ కుమార్,డి.రమాదేవి, పి ఈ టి మాధవరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైలవరంలో సిసి రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

● ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.60 కోట్లు మంజూరు ● పొందుగల లో రూ.39 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం ● మొరుసుమిల్లి లో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ

మైలవరంలో...

పొందుగల లో....

మొరుసుమిల్లి

మైలవరం,అక్టోబరు 15 (వార్తాప్రభ) : పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మైలవరం పట్టణంలో సిసి రోడ్లు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరంలో సిసి రోడ్లు నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నిధులతో దేవుని చెరువు లో అంతర్గత రహదారులను సిసి రోడ్లు గానూ ,పొందుగల వెళ్లే రహదారి నిర్మాణానికి, 4వ సచివాలయం పరిధి లోని రహదారులలో సిసి రోడ్లు నిర్మించ నున్నట్లు తెలియజేశారు.మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.22.5 కోట్లు మంజూరు అయ్యాయని,వీటిలో ఒక్క మైలవరం మండలానికి రూ.5 కోట్లు మంజూరైనట్లు తెలియజేశారు. వచ్చే రెండు వారాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందనీ,రాష్ట్ర వ్యాప్తంగా 'పల్లెపండుగ'ను గొప్ప వేడుకగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాం అన్నారు.

పొందుగల లో..... మండలంలోని పొందుగుల గ్రామంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన నిధులతో ఇటీవల నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.గ్రామంలో 865 మీటర్ల పొడవునా 4 సిసి రోడ్లు నిర్మాణానికి రూ.39 లక్షలు వెచ్చించి పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మొరుసుమిల్లి లో.... పల్లె పండుగ కార్యక్రమంలో భాగం గా మండలంలోని మొరుసుమిల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి సిసి రోడ్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన రూ.32.50 లక్షలతో 722 మీటర్ల మేర 4 సిమెంట్ రోడ్లు నిర్మించ నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ),స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టు మహేష్ కు పితృ వియోగం

కాజులూరు,అక్టోబరు 15 (వార్తాప్రభ) : సీనియర్ జర్నలిస్టు దేవు మహేశ్వరరావు తండ్రి దేవు తాతారావు(92) సోమవారం ఉదయం మృతి చెందారు. కాజులూరు మండలం మతుకుమిల్లి చెందిన దేవు తాతారావు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యం కారణంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు ఈయనకు ముగ్గురు కుమారులు , ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఈయన మృతి పట్ల పలువురు ప్రముఖులు, జర్నలిస్టు లు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆదర్శ మూర్తి అబ్దుల్ కలాం - డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు



కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎ పి జెఅబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు తెలిపారు. పరిశోధకులు, ఎందరికో స్ఫూర్తి ప్రదాత, పట్టుదలకు, అకుంఠిత దీక్షకు, క్రమశిక్షణకు, నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటానికి డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మహాత్ముల జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు. కలామ్ గారి సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, వారి జీవిత విషయాలను విద్యార్థులు తప్పకుండా చదవాలని అన్నారు. డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అకుంఠిత దీక్షతో చదువుకుని పరిశోధనలో ఖ్యాతి ఘడిస్తూ భారత కీర్తి కిరీటాన్ని దిగంతాలకు వ్యాప్తి గావించిన ఆదర్శ మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, గౌరీ ప్రియ వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికే "పల్లె పండుగ" - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడుఅక్టోబరు 15 (వార్తాప్రభ) : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా జరిగింది. వీరులపాడు మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుకోట్ల మేర నిధులు మంజూరైనట్లు వివరించారు. జుజ్జూరు గ్రామంలో సుమారు 70లక్షలు, అల్లూరులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు.

అత్యాధునిక పరికరాలు... ఆరు ఆపరేషన్ థియేటర్లు వంద బెడ్లతో న్యూరో స్టార్ రెండవ భవనం ప్రారంభం

కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : కాకినాడలో ప్రఖ్యాత న్యూరో హాస్పిటల్ అయిన న్యూరోస్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 100 బెడ్లతో కూడిన తమ రెండవ నూతన భవనాన్ని డా. అశోక్ కుమార్ ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్ ఈ దసరా సందర్భంగా 13వ తేదీన హాస్పటల్ అధినేత డా.ఎం.అశోక్ (న్యూరో సర్జన్) సమక్షంలో అతిరథ మహారథుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం.పీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఉదయ్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తనయుడు పంతం సందీప్ రాజకీయ ప్రముఖులు, ప్రముఖ డాక్టర్లచే అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ జరిగింది.ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులను డా. ఎం.అశోక్ సత్కరించి ఆహ్వానం పలికారు. మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల,డి జీ.వి.ఎన్.బి.ఆర్ శాస్త్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డా.అశోక్ కుమార్ (న్యూరో సర్జన్) మీడియాతో మాట్లాడుతూ న్యూరోస్టార్ హాస్పిటల్ అన్ని రకాల వైద్య సేవలు 24/7 అందించడంలో ఎల్లప్పుడూ ముందుండి గత నాలుగు ఏళ్ళుగా ఎన్నో రకాల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు,ఎన్నో రకాల స్ట్రోక్ కేసులు,ముఖా దవడ సంబంధిత గాయాలు,అన్ని రకాల ఆర్థో సర్జరీలు,ప్లాస్టిక్ సర్జరీలు, సాధారణ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.ప్రజలకు అతి తక్కువ ఖర్చులోనే అత్యాధునిక సేవలు అందించడంలో న్యూరోస్టార్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రజల ఆశీర్వాదంతో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి అందులో 100 బెడ్లు ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి అధునాతన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక పరికరాలు (లేటెస్ట్ ఎక్విప్మెంట్స్) ఏర్పాటు చేసి ఆరు ఆపరేషన్ థియేటర్స్, 40 ఐసియు బెడ్స్,సిటి స్కాన్ లాంటి అడ్వాన్స్ ఎక్విప్మెంట్స్ పొందిపరిచి అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించడానికి న్యూరో స్టార్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజకీయ నాయకులకు ప్రముఖులకు, వైద్యులకు హాజరైన ప్రజలకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థులు అబ్దుల్ కలామ్ ను స్ఫూర్తి గా తీసుకోవాలి-డా.బి.రమేష్ రెడ్డి

మైలవరం,అక్టోబరు 15 (వార్తాప్రభ) : విద్యార్థులు అబ్దుల్ కలామ్ ను స్ఫూర్తి గా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి అన్నారు.కళాశాలలో ఏరో స్పేస్ ఇంజనీరింగ్ విభాగం,కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సంయుక్తాధ్వ ర్యంలో మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, ప్రపంచమేధావి డా.ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ 93వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరో స్పేస్ ఇంజనీరింగ్ విభాగం వారు విద్యార్థిని, విద్యార్థులకు క్రియేటివ్ మైండ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రధమ,ద్వితీయ బహుమ తులు అందజేశారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ అబ్దుల్ కలాం రాష్ట్రపతి హోదాలో ఉన్నప్పటికీ అతి సాధారణ పౌరుడు గా మెలిగాడని అన్నారు. ఆయన కృషి వల్ల ప్రపంచ దేశాల్లో భారత దేశానికి ఖ్యాతి చేకూరిందని, ప్రతి విద్యార్థి కలాం ను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞాన సంపన్నులుగా ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు.ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడాల్లో నడవాలని కోరారు. ఏరో స్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి. లొవరాజు మాట్లాడుతూ పేపర్ బాయ్ స్థాయి నుంచి మిసైల్ మాన్ స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలామ్ అని కీర్తించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్, ఎన్ .ఎస్.ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్. నరేంద్ర, డీన్స్ మరియు వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు ఉచితంగా సామూహిక నట్టల నివారణ కార్యక్రమం..

విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు గొర్రెలు మేకలకు. ఉచితముగా నట్టల నివారణ మందు వేయడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. నట్టల నివారణ మందు వేయడం ద్వారా జీవాల బరువు పెరిగి, మరణాలు తగ్గుతాయన్నారు. రక్తహీనత నివారించబడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నట్టల నివారణ ముందును జిల్లాలోని ప్రతి పశు వైద్యశాలలోనూ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 15 రోజుల కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా మందులను వేయడం జరుగుతుందని జిల్లాలోని గొర్రె, మేకల పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు హనుమంతరావు ఆ ప్రకటనలో కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

పెడన,అక్టోబరు 15 (వార్తాప్రభ) : పెడన మండలం నందమూరు, జింజెరు, అచ్చివారిపాలెం గ్రామాలలో "పల్లె పండుగ" కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..." ఈ రోజు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికము. రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్ల నిధులతో ఒకే సారి 30 వేల పనులు శ్రీకారం చుట్టారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో, అదే విధంగా డిప్యూటి సీఎం అయినా కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టడం జరిగింది. దాంట్లో భాగంగా పెడన నియోజకవర్గంలో పెడన మండలం నందమూరు గ్రామంలో 22 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసుకొని పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. జింజెరు గ్రామంలో 5.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా అచ్చివారిపాలెం గ్రామంలో 27.00 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు పంచకర్ల సురేష్ బాబు అర్జా నగేష్ శలపాటి వీరప్రసాద్ గుడిసేవరామారావు శీరం ప్రసాద్ పరసా రాంబాబు క్రోవి వాయినందన రావు నాగరాజు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ ఒడ్డున కనువిందు చేసేలా.. డ్రోన్ షో

● రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై కలెక్టర్ సృజన కసరత్తు

విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఈ నెల 22వ తేదీన కృష్ణానది తీరంలో నిర్వహించే భారీస్థాయి డ్రోన్‌షోకు చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ సృజన మంగళవారం పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌ను సందర్శించారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. డ్రోన్ సదస్సు వేదిక అయిన మంగళగిరి సీకే కన్వెన్షన్ నుంచి బబ్బూరి గ్రౌండ్‌కు డెలిగేట్స్‌ను తీసుకురావడం, వాహనాల పార్కింగ్, వివిధ వేదికల ఏర్పాటు తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి తదితరులు పాల్గొన్నారు.

భారతజాతి గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం

● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ, అక్టోబరు 15 (వార్తాప్రభ) : మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆ మహనీయుని జయంతి వేడుకలు ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. రాష్ట్రపతిగా దేశానికి కలాం అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అని.. సాధారణ స్థాయి నుండి దేశ మొదటి పౌరుని వరకు ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కలాం.. భారత అణురంగంలో అత్యున్నతస్థాయికి చేరుకుని క్షిపణి పితామహుడిగా కీర్తిగడించారన్నారు. పట్టుదల, కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టం కాదని నిరూపించిన వ్యక్తి అని కొనియాడారు. ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మేడా రమేష్, కాళ్ల ఆదినారాయణ, మీసాల సత్యనారాయణ, వి.బి.ఆచారి, రేపాల కిరణ్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల స్కీం కమిటీ ఏర్పాటునకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **జవహర్ నగర్, (వార్తా ప్రభ)**

ప్రజావాణి కి 406 దరఖాస్తులు

హైదరాబాద్: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సనాతన ధర్మ పరిరక్షణకై జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన

సికింద్రాబాద్ అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరి గూడ ప్రాంతంలోని ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు.ఈ పరిణామాన్ని నిరసిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకై గ్రేటర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10:00 గంటలకు ముత్యాలమ్మ ఆలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ యొక్క నిరసన కార్యక్రమాల్లో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గారు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం గారు, నియోజకవర్గాల ఇన్చార్జి లు పాల్గొనున్నారు కావున గ్రేటర్ లోని నియోజకవర్గాల ఇన్చార్జిలు, నాయకులు, వీరమహిళలు, వివిధ పదవులలో ఉన్న నాయకులు, జన సైనికులు, తరలిరావాలని , బుధవారం రేపు ఉదయం 10:00 గంటలకు ఆలయం వద్ద ప్రక్కన ఒకచోట అందరూ చేరుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా జనసేన పార్టీ కార్యాలయం కోరింది.

జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి.

కొత్తగూడెం,అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) విద్యార్థులు మరియు యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాల కు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడా జ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మరియు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కొత్తగూడెం చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మరియు యువత దృష్టి క్రీడలపై తీసుకువెళ్లి క్రీడా తెలంగాణ గా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ లక్ష్యం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ కి సంబంధించి అనువైన స్థలాన్ని సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. ఈ సీఎం కప్ అనంతరం సుమారు 500 మంది క్రీడాకారులు బయటకు వస్తారని, వారందరికీ అకాడమీలో శిక్షణ ఇచ్చి రాబోయే కాలంలో ఒలంపిక్స్ క్రీడలలో పథకాలు సాధించ డమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికోరిక అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఏ మూల చూసిన మంచి అథ్లెటిక్స్ ఉన్నారు అని అన్నారు. ఒకవైపు ఇల్లందు మరియు భద్రాచలం పవర్ లిఫ్టింగ్ కు హబ్ లా ఉన్నాయన్నారు. ఎ. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనస భ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడ రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకువెళ్తూ గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా ఈ సీఎం కప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి ఉన్నారు అని తెలిపారు.

డ్రగ్స్ కట్టడిపై దృష్టి పెట్టండి

నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై కఠినంగా వ్యవహరించండి. ఎ.రంగారెడ్డి ఎక్సైజ్ అధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటి కమిషనర్ పి.దశరథ్

హైదరాబాద్: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)రంగారెడ్డి ఎక్సైజ్ పరిధిలో ఎక్సైజ్, డి టి ఎఫ్ (జి ల్లా టాస్క్ ఫోర్స్) టీమ్‌లు పటిష్టంగా పని చేస్తు గట్టి నిఘా పెంచి డ్రగ్స్‌పై, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ ఉక్కు పాదం మోపాలని డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అదేశించారు. మంగళవారం అబ్కారీ భవన్‌లో రంగారెడ్డి జి ల్లాలో పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సెప్టెంబ రు నెలలో ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ పనితీరు సంతృప్తికరంగా ఉన్నా కూడ మరింతగా కృషి చేయాల్సిన అవసరముందాన్నారు. సెప్టెంబ రులో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 56 కేసులు నమోద్నా చేసి 53 మందిని అరెస్టు చేసి 111 లీటర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు.నాటుసారాను పూర్తి స్థాయిలో అరికట్టాలనే ఉన్నతాధికారుల మేరకు మరింతగా పని చేసి నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణాలేకుండా చేయాలన్నారు.జి ల్లాలో మూడు కేసుల్లో ఏడుగురిని అరెస్టు చేసి 81 లీటర్ల నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాని పలు ప్రాంతాల్లో ఖాళీ సీసాల్లో కల్తీ మద్యం నింపి అమ్మకాలు జరుపుతున్నారు. వీటికి తోడు కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చె ఎన్‌డీపీఎల్ మద్యాన్ని రాకుండా చర్యలు తీసుకోవాలని, ఎయిర్‌పోర్ట్ ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలని డిప్యూటి కమిషనర్ అదేశించారు.జి ల్లాలో 210 కిలోల గంజాయి, నాలుగు కిలోల గంజాయి చాక్లెట్లు, 3 కిలోల హషీష్ అయిల్, 6.4 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. దూల్‌పేట్ ప్రాంతంలో గట్టి చర్యలు చేపట్టడంతో గంజాయి వ్యాపారాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారం ఉందని, ఈ గంజాయి అమ్మకాలపై మరింతగా నిఘా పెంచి గంజాయిని, డ్రగ్స్‌ను పట్టుకోవాలన్నారు.ఇతర పెండింగ్ కేసుల్లో చార్జీషీట్స్‌వేయడం, లిక్కర్ అమ్మకాల్లో ధరల వ్యత్యాసాలు లేకుండా చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అసిస్టేంట్ కమిషనర్ ఆర్ కిషన్, శంషాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి , సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్లు కృష్ణప్రియ, ఎస్‌కె పయాజోద్దీన్, కె. నవీన్‌కుమార్, ఎస్, ఉజ్వలరెడ్డి, కె. విజయ భాస్కర్‌తో పాటు ఏఈఎస్‌లు, డిటిఎఫ్ టీమ్, 20 ఎక్సైజ్ స్టేషన్ల సీఐలు పాల్గొన్నారు.

ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

● **రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి ● ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో ప్రతి ఉద్యోగి కీలకమే ● గైర్హాజరీలు చేసే వాళ్లపై వేటు తప్పదు ● నూతన ఉద్యోగులందరూ విధిగా భూ గర్భ గనుల్లో పనిచేసేలా చూడాలి క్రమశిక్షణ, సమయపాలనతో ప్రతీ ఒక్కరూ కంపెనీ ఉన్నతికి కృషి చేయాలి ● అన్ని ఏరియాలో జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**

హైదరాబాద్ : అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాత్ర చాలా కీలకమని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాల్సిందేనని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన మంగళవారం సాయంత్రం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనకబడి ఉండటంపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.. ఉత్పత్తిలో వెనకబడి ఉన్న సంబంధిత ఏరియా జీఎంల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి భారీ వర్షాల వల్ల కొంత నష్టం వాటిల్లిందని, దీన్ని అధిగమించడానికి ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు అతికీలకమన్నారు. రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించేలా చూడాలన్నారు. ప్రతీ రోజూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన తరుణంలో యువ కార్మికులు విధులకు గైర్హాజరు అవుతుండటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులను సరిగా నిర్వహించకపోవడం, సమయపాలన పాటించకపోవడం, గైర్హాజరు వంటి విషయాలు తన దృష్టికి వచ్చాయని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎందరో నిరీక్షిస్తున్నారని, కానీ, సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించినా డ్యూటీ సరిగా చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో చాలాకాలంగా విధులకు రానివాళ్లను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు. గైర్హాజరీల వల్ల ఇతర ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, అలాగే ఉత్పత్తి లక్ష్యాలపైనా ప్రభావం చూపుతోందన్నారు. పని సంస్కృతిని మెరుగుపరిచేందుకు వీలుగా నూతన ఉద్యోగులందరినీ విధిగా ఐదేళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అవగాహన సదస్సులోనూ పలువురు సీనియర్ కార్మికులు ఈ విషయంపై అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. ప్రతీ అధికారి కూడా క్షేత్ర స్థాయిలో ఉంటూ ఉత్పత్తి సాధనకు కృషి చేయాలన్నారు.ఇప్పటికే వర్షాల వల్ల, ఇతర కారణాలతో ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 10% వెనుకబడి ఉన్నామని, దీనిని పూడ్చుకోవడంతోపాటు నెలవారి లక్ష్యాలు కూడా సాధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దీనికోసం గనులవారీగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు జరపాలన్నారు. సమావేశంలో డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణరావు, శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం(మార్కెటింగ్) శ్రీ రవి ప్రసాద్ , కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి.....!

శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు. దిశా ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ.....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం,అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి), ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలని రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం తీసుకొస్తున్న పథకాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు కోరారు. మల్లవరం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం అనేక బహుముక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలో ఒంటరి మహిళలు వెనుకబడిన మహిళలకు కావలసిన ఇంద్ర మహిళలు పెన్షన్లు దిశా కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ దిశా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక బహుముక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రతి సంవత్సరం దసరాకి బతుకమ్మ ఉత్సవ నిర్వహించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దిశా ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమం నిర్వహించేందుకు జాతీయ చైర్మన్ బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఇలా నేతృత్వంలో సిద్ధమవుతున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

కామారెడ్డి,అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)కామారెడ్డి జిల్లా బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామితులైన జనగామ మాజీ సర్పంచ్ పాత రాజు ని మరియు డైరెక్టర్ తోట రమేష్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ ఆధ్వర్యంలో మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువలతో ఘన సన్మానం చేశారు. ముమ్ముందు ఉన్నత పదవులు పొందాలని ఆకాకసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,రోడ్డ బాబు, సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, రంజిత్ కుమార్ శివకుమార్,మాణిక్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తగూడెం నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం.

కొత్తగూడెం,అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రితో పాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురి అవుతుండటం తో ఛలించిన స్థానిక కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంపై బత్తిడి తెచ్చి పాల్వంచ కు డియాలసిస్ కేంద్రాన్ని సాధించిపెట్టారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

జన్మ దినము పురస్కరించుకుని వేములవాడలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి,అక్టోబర్ 15 (వార్తాప్రభ):పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ జన్మదినం ను పురస్కరించుకుని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి,వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం లో వారిని దర్శించుకొని పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పర్యాలు స్వామివారి శేష వస్త్రములు మరియు ప్రసాదం,స్వామి వారి చిత్రపటాన్ని వారికి అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులతో పాటు కార్యకర్తలు కృషి చేయాలి.

● **కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు**

కూకట్ పల్లి,అక్టోబర్15 (వార్తప్రభ): కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులతో పాటు కార్యకర్తలు కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు.దసరా మరియు దీపావళి పండుగ పురస్కరించుకొని

పార్టీ సీనియర్ నాయకులు మరియు డివిజన్ మరియు మహిళా అధ్యక్షురాలు బాలానగర్లోని పార్టీ కార్యాలయానికి తరలివచ్చి రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని తగిన పదవులు కల్పిస్తుందని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా నాయకులతో పాటు కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్,గంధం రాజు,శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి,అక్టోబర్15 (వార్తప్రభ):విజయదశమి (దసరా) సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావును, మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి లను వారి వారి నివాసాల వద్ద వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాజీ కార్పొరేటర్ రంగారావులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షల వెల్లువ.



కూకట్ పల్లి,అక్టోబర్15 (వార్తప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత.అరికెపుడి గాంధీ జన్మదిన సందర్భంగా గాంధీతో పాటు కొండగట్టు అభయ ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు. తదనంతరం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు, జిల్లా గణేష్ నేత గజమాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్,జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి,మహేష్, లాలన్, సాయి,కార్తిక్ తో పాటు డివిజన్ నాయకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పశు సంపదను పెంపుతో పాడి పరిశ్రమను కాపాడుకోవాలి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 15:(వార్తప్రభ) వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమంను పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు..అనంతరం గ్రామంలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మారుతున్న వ్యవహార శైలికి పశుసంపదను పెంపొందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 85 వేలలకు పైగా గేదెలు, ఆవులుఉన్నాయని, సంఖ్య తక్కువ ఉందని పాడి పరిశ్రమను పెంపొందించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలన్నారు.

ఎడిటోరియల్

బీజేపీకి దూరంగా జగన్

వైఎస్ జగన్ ఆలోచనల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. బీజేపీ వాడుకుని వదిలేసే రకం అన్న నిర్ణయానికి వచ్చారు. నాడు చంద్రబాబు, నేడు తాను బీజేపీ దెబ్బకు బలయిపోయానని వైఎస్ జగన్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే ఆయన స్వరం ఇటీవల కాలంలో మారుతుంది. ఆయనతో పాటు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి లాంటి వాళ్లు కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ?కి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు. దీన్ని బట్టి బీజేపికి దూరమవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లే కనపడుతుంది. జగన్ మాటలను బట్టి అది సులువుగా అర్థమవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తనకు అన్యాయం చేసిందన్న ధోరణిలో జగన్ ఉన్నారు.నిజానికి జగన్ ఎప్పుడూ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. అలాగని వ్యతిరేకించలేదు. 2014లో జగన్ ను తమ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని జగన్ ను ఆ పార్టీ నేతలు కోరారని అప్పట్లో అనేక కథనాలు కూడా వచ్చాయి. కానీ మాత్రం 2014, 2019, 2024 ఎన్నికల్లో బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. కాకుంటే 2019 ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత తన పార్టీ బీజేపీ కేంద్రంలో ప్రవేశ పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమికి దూరంగానే జగన్ నాటి నుంచి నిలిచారు. కాంగ్రెస్ తనను అక్రమ కేసులు పెట్టి జైలులో వేశారన్న ఏకైక కారణంతో ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. పైగా రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ కావడం, వ్యతిరేకత ప్రజల్లో ఉండటంతో దాని దరి చేరలేదు.2024 ఎన్నికలలో జగన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గట్టెక్కిస్తాయని గట్టిగా విశ్వసించారు. అస్సలు టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని కూడా నమ్మారు. కానీ బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తు కుదిరింది. అయినా జగన్ ఒంటరిగానే పోటీ చేశారు దారుణంగా ఓటమి పాలయ్యారు. ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నారంటే జగన్ ఎన్నికల కౌంటింగ్ కు ముందు దేశంలోనే వైసీపీ రికార్డు స్థాయిలో విజయం సాధిస్తుందని చెప్పారు. అంత కాన్ఫిడెంట్ గా ఉన్న జగన్ కు ఫలితాల తర్వాత దిమ్మతిరిగిపోయింది. తన ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వచ్చిందో ఆయనకు అర్థం కాలేదు. అందుకు ఈవీఎంలు కారణమని, పరోక్షంగా బీజేపీ కూడా కొంత తోడ్పడిందని జగన్ నమ్ముతున్నారు.ఈ నేపథ్యంలోనే హస్తిన స్థాయిలో తనకు ఏదో ఒక ఆసరా అవసరమని జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే ఇండియా కూటమితో చెలిమికి సిద్ధమయినట్లే కనపడుతుంది. అయితే నేరుగా పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోయినా మద్దతును పరోక్షంగా ఇవ్వాలని భావిస్తున్నట్లుంది.

జగన్ రెడ్డి కల్తీ వ్యాపారానికి పీడినందునే ఏడుపు!!!

- మద్యం షాపుల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరిగింది
- ప్రభుత్వంపై నమ్మకంతో మహిళలు కూడా షాపులకు దరఖాస్తు చేసుకున్నారు - షాపుల కేటాయింపుపై జగన్ రెడ్డి విమర్శలు హేయం - జగన్ రెడ్డి కల్తీ బ్రాండ్లతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు
- విలువల గురించి మాట్లాడే జగన్ గత ఐదేళ్ల వ్యాపారంపై సమాధానం చెప్పాలి - సిండికేట్ అయ్యారనే జగన్ వ్యాఖ్యలపై
మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

మచిలీపట్నం అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)ఐదు సంవత్సరాల పాటు మద్యం వ్యాపారంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డికి.. మద్యం షాపుల కేటాయింపు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి కల్తీ వ్యాపారం నుండి ప్రజల్ని కాపాడాలనే లక్ష్యంతోనే నూతన ఎక్సైజ్ పాలసీ రూపొందించాం. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీ ఆరు రాష్ట్రాల్లో తిరిగి అక్కడి పాలసీలను పరిశీలించింది. ప్రభుత్వ విధానాలు, పారదర్శకతను చూసి ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా 90వేల దరఖాస్తులు వచ్చాయి. దాదాపు రూ.1798 కోట్ల ఆదాయం వచ్చింది. మద్యం షాపుల కేటాయింపు చూసి ప్రజలు, వ్యాపారులు అంతా హర్షం వ్యక్తం చేస్తుంటే.. జగన్ రెడ్డికి ఎందుకింత ఏడుపు అని ప్రశ్నించారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ఆ హామీ ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. మద్యం తయారీ నుండి అమ్మకం వరకు మొత్తం వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నాడు. ఇప్పుడు వ్యవస్థ మొత్తాన్ని పారదర్శకంగా మార్చడంతో తన కల్తీ ఆదాయానికి గండిపడిందనే బాధతో జగన్ రెడ్డి పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు. ఐదేళ్లు జగన్ రెడ్డి కల్తీ మద్యం వ్యాపారం కారణంగా.. వేలాది మంది ప్రజల ప్రాణాలు పోయాయి. లక్షలాది మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది లక్ష కోట్ల ప్రజల సొమ్మును దిగమింగిన జగన్ రెడ్డి.. ఇప్పుడు నైతిక విలువలు అంటూ డైలాగులు చెబుతున్నాడు. సిండికేట్లు అంటూ మాట్లాడే జగన్ రెడ్డీ.. నిజంగా సిండికేట్ అయితే ఇన్ని దరఖాస్తులు వచ్చేవా? ఇంత పారదర్శకంగా కేటాయింపులు జరిగేవా? జగన్ రెడ్డి ఐదేళ్ల అరాచకం నుండి బయటపడిన రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ముందుకు వస్తున్నారు. మహిళలు కూడా మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవడమే.. ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం. ఇంత స్పష్టంగా అన్నీ కనిపిస్తున్నా.. దిక్కుమాలిన విమర్శలు చేయడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి. ఇలానే పిచ్చి పిచ్చి ప్రేలాపనలకు పోతే సహించబోమని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. స్కూల్, ఆస్పత్రి, దేవాలయాలకు వెనుకనే మద్యం షాపులు ఏర్పాటు చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. కానీ.. మేము గుడి, బడి, ఆస్పత్రులకు 100 మీటర్ల పరిధిలో మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీల్లేగుండా చర్యలు తీసుకుంటుంటే.. విమర్శలు చేయడానికి కాస్తైనా సిగ్గుపడాలి. ఇలాగే దిక్కుమాలిన విమర్శలు చేస్తూ వెళ్తే జగన్ రెడ్డికి ప్రజలే తరిమికొడతారని గుర్తుంచుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థల సమగ్ర అభివృద్ధితో రైతాంగానికి మేలు.

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.

ఘంటసాల: అవనిగడ్డ: అక్టోబర్ 15(వార్తాప్రభ ప్రతినిధి)అవనిగడ్డ నియోజకవర్గంలో డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థల సమగ్ర అభివృద్ధికి స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ (ఎస్.డీ.ఎం.ఎఫ్) నిధుల నుంచి రూ.ఐదు కోట్ల 90 లక్షల 32 వేలు నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఘంటసాలలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రధానంగా మేదూరు, పమిడిముక్కల, అచ్చెంపాలెం, కొడాలి, దేవరకోట, గుండేరు డ్రైనేజీ బేసిన్ పరిధిలో గుండేరు మేజర్ డ్రైనేజీ సమగ్ర అభివృద్ధికి రూ.కోటి 95 లక్షల 18 వేలు మంజూరు అయినట్లు తెలిపారు. రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.73.35 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్ నెంబర్-1 డ్రైనేజీ అభివృద్ధికి రూ.15.65లక్షలు, గోపన్న చెరువు మైనర్ డ్రైనేజీ అభివృద్ధికి రూ.9.55 లక్షలు, చల్లపల్లిలోని చిల్లలవాగు మీడియం డ్రైనేజీ అభివృద్ధికి రూ.24.89 లక్షలు, అవనిగడ్డ డ్రైనేజీ సెక్షన్-1 పరిధిలోని ఔట్ ఫాల్ స్లూయిజుల కేఈటీ బ్యాంక్స్ అభివృద్ధికి రూ.19 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. నాగాయలంకలో దివి సౌత్ సెక్షన్ కాలువల షెటర్లు అభివృద్ధికి రూ.68.10లక్షలు, పులిగడ్డ ఆక్విడెక్ట్ రైట్ ఫ్లాంక్ రెగ్యులేటర్ (ఆర్.ఎఫ్.ఆర్) షటర్ల అభివృద్ధికి రూ.36.55 లక్షలు, ఎల్.ఎఫ్.ఆర్ షటర్ల అభివృద్ధికి రూ.29.40 లక్షలు, హెడ్ వర్క్స్ కోసం రూ.44.10 లక్షలు, అవనిగడ్డ మెయిన్ రెగ్యులేటర్ అభివృద్ధికి రూ.37.20 లక్షలు, కేఈబీ కెనాల్ ప్రధాన పంట కాలువ శ్రీకాకుళం సెక్షన్ పరిధిలోని నిమ్మగడ్డ, వల్లూరుపాలెంల్లో లాక్ ఛాంబర్ల అభివృద్ధికి రూ.33.50 లక్షలు, దివి సబ్ డివిజన్ పరిధిలోని డీఎల్ఎఫ్, డీఆర్ఎఫ్, కేఈటీ బ్యాంక్స్ అభివృద్ధికి రూ.34.30 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు.గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో డ్రైనేజీ ఇరిగేషన్ రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రైతాంగం అపార నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలువల షెటర్లు, లాకులతో పాటు పులిగడ్డ ఆక్విడెక్ట్, అవుట్ ఫాల్ స్లూయిజులు పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టం కలిగిందన్నారు. ఫలితంగా గత ఐదేళ్లలో కోడూరు నాగాయలంక మండలాల్లో ఐదు వేల ఎకరాలు సాగుకు నోచుకోలేదన్నారు. రైతు పోరుబాట పేరుతో తాము ఎన్నిసార్లు నాటి వైసీపీ సర్కార్ దృష్టికి రైతుల సమస్యలు తీసుకువెళ్లినా నాటి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజవర్గంలోని పంట కాలువలు, డ్రైనేజీల్లో తూటికాడ గుర్రపు డెక్క, పూడిక పూర్తిస్థాయిలో యుద్ధప్రాతిపదికన షార్ట్ టెండర్ పద్ధతిలో తొలగించి రైతులకు సాగుకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి తోడు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజీ రంగాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రూ.ఐదు కోట్లకు పైగా నిధులు విడుదల చేయడం పట్ల ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇరిగేషన్ మంత్రి రామానాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అవనిగడ్డ నియోజకవర్గంలోని కరకట్టల ఎత్తు పెంచేందుకు, అవుట్ ఫాల్ స్లూయిజుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి ఘంటసాల మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినంపూడి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు బి ఎల్ ఓ డ్యూటీ ని నిలిపేయాలి

వీరులపాడు, అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అల్లూరు ప్రజా దర్బార్ లో నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కు వినత పత్రం అందజేశారు. అంగన్వాడీ టీచర్స్ అనేక సమస్యలతో పలు ఇబ్బందులు గురవుతున్నారని చిన్నారులకు పోస్టుకాహారం అందించడం, చిన్నారులకు వారి ఇంటి వద్ద నుండి అంగన్వాడి కేంద్రాలు తీసుకురావడంలో టీచర్లు ఎంతో ఇబ్బందులు గురి అవుతున్నారు. గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించే బాధ్యత అంగన్వాడీ టీచర్స్ నిర్వహిస్తున్నారని, వీటితోపాటు అదనంగా బి ఎల్ ఓ డ్యూటీ నిర్వహించడం కష్టంగా ఉందని బిఎల్ఓ డ్యూటీని అంగన్వాడీ టీచర్లకు విధుల నుండి నిలుపుదల చేయాలని కోరుతూ తంగిరాల స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరిత కృష్ణవేణి రేణుక కవిత తదితరులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఆదూరుపల్లిలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

చేజర్ల అక్టోబర్ 15 (వార్తాప్రభ) భారత క్షిపణి పితామహుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను చేజర్ల మండలం ఆదూరుపల్లి లో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్.బషీర్ పఠాన్ షానవాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ కలాం యువతరాని కి మార్గదర్శకుడు గా ప్రేరణగా నిలిచారని విద్యార్థులే దేశ భవిష్యత్తు అని వారిని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చన్న కలాం గొప్ప ఆలోచనలు దేశంలో మిలియన్ల మందికి స్ఫూర్తి నిచ్చాయన్నారు.క్షిపణి మరియు లాంచ్ వెహికల్ అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషికి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు పొందాడని ఆయన జీవితం ఎంతోమంది యువతకు ఆదర్శ ప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు యువత పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం

విజయనగరం, అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయానుసారం పాలధార, తెల్ల ఏనుగు, అంజలిరథం, బెస్తవారి వల ముందు నడవగా అమ్మవారి సిరిమాను ముమ్మార్లు పురవీధుల్లో ఊరేగింది. సిరిమాను రూపంలో పైడితల్లి అమ్మవారు తన పుట్టినిల్లు అయిన కోట వద్దకు వెళ్లి రాజ కుటుంబాన్ని, ఉత్సవానికి హాజరైన అశేష జన వాహినిని ఆశీర్వదించారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు అమ్మవారికి ప్రతిరూపంగా సిరిమాను అధిరోహించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సిరిమాను రథం నడక మధ్యాహ్నం 3.43 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5.30 గంటలకు ముగిసింది. ఈ అపూర్వ ఘట్టాన్ని లక్షలాదిమంది భక్తులు తిలకించి పరవశించిపోయారు. పైడిమాంబకు భక్తులు జేజేలు పలికారు రాష్ట్ర ఎండోస్‌ఎండ్ఈ, సెర్ప్, ఎన్నార్టై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సిరిమాను రథం వెంట ఉండి ఆద్యంతమూ నడిపించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ.... ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలను జారీ చేస్తూ, ఉత్సవాన్ని సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేసారు. అమ్మవారి సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు, పైడితల్లి ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, సుధా గజపతి, ఊర్మిళగజపతి, ఇతర రాజ కుటుంబీకులు ఎప్పటిలాగే కోట బురుజు పైనుంచి తిలకించారు. వీరితోపాటు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, విశాఖ ఎంపి భరత్, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఉండి ఎంఎల్ఏ ఆర్.రఘురామకృష్ణరాజుతదితర ప్రముఖులు సిరిమానోత్సవాన్ని వీక్షించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తమ కుటుంబంతో కలిసి డిసినిబి వద్ద ఆసీనులై ఉత్సవాన్ని తిలకించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా యంత్రాంగం కృషి ఫలితంగా సిరిమానోత్సవం అత్యంత ఘనంగా, సంప్రదాయ బద్దంగా, ప్రశాంతంగా పూర్తయింది.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

ఆత్మకూరు డి.ఎస్.పి వేణుగోపాల్

అనుమసముద్రంపేట అక్టోబర్ 15 (వార్తాప్రభ) బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వల్ల విస్తారంగా కురుస్తున్న వర్షాలు తుఫానుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ కే.వేణుగోపాల్ పేర్కొన్నారు .ఆయన మంగళవారం ఏఎస్ పేట మండల కేంద్రం లోని నక్కల వాగు గుడిపాడు గ్రామంలో గల వాగును పరిశీలించి వాగుల్లో పారుతున్న నీరు ప్రజల రాకపోకలను పరిశీలించారు. అలాగే లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన డి.ఎస్.పి లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారులు ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అలాగే అధికారులందరూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఆదుకునేలా ఉండాలన్నారు.తుఫాన్ వల్ల ఎలాంటి సమస్య ఎదురైనా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు.డిఎస్పీ వెంట సంగం సిఐ వేమారెడ్డి పేట ఎస్ఐ సైదులు సిబ్బంది ఉన్నారు.

జిల్లా ఇన్ చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన బీజేపీ నేతలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఎన్టీఆర్ జిల్లా ఇన్ చార్జి మంత్రిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బీజేపీ మైలవరం నియోజకవర్గ నేతలు మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు, కిలారు దిలీప్, మైనార్టీ సెల్ షేక్ బాజీ, మహిళా మోర్చా రత్నకుమారి, కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ప్రవీణ్, రెడ్డిగూడెం బలగాని గోపి, కొత్తపల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

పోడూరు: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) చిన్నతనం నుండి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూర్య కుమార్ అన్నారు. క్షిపణి శాస్త్రవేత్త,మాజీ రాష్ట్రపతి అయిన ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జయంతి కార్యక్రమాన్ని పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ముందుగా కలామ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ దండ వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలామ్ క్షిపణి శాస్త్రవేత్త గాను, భారత 11 వ రాష్ట్రపతి గాను దేశానికి సేవలందించారని విద్యార్థులు అబ్దుల్ కలామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూర్య కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కడలి లీలా వెంకటేశ్వరమ్మ, కడలి లీలావతి, మామిడిశెట్టి వరలక్ష్మి,విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

వరుస దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు



కలువాయి అక్టోబర్ 15 (వార్తాప్రభ) మండల కేంద్రంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం మరువక ముందే అదే వీధిలో తాళం వేసిన ఇంట్లో ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ చేశారు.కలువాయి పట్టణంలోని బజారు వీధిలో ఉండే శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళాలు వేసుకుని బెంగుళూరుకు వెళ్ళాడు.అది పసి గట్టిన దుండగులు సోమవారం రాత్రి ఆ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 90 వేలు నగదు రెండు సవర్లు బంగారు అపహరించుకుని వెళ్లారు.శ్రీనివాసులు రెడ్డి ఇంట్లో పని చేసే పని మనిషి ప్రతిరోజూ ఉదయాన్నే వచ్చి ఇంటిముందు ముగ్గు వేసి వెళ్ళేది.ఎప్పటి లాగే మంగళవారం ఉదయం ఇంటి వద్దకు వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి ఇంటి యజమాని శ్రీనివాసులు రెడ్డికి తెలుపగా పక్కనే ఉన్న ఇంటి యజమాని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని స్థానిక ఎస్ఐ సుమన్ పరిశీలించగా బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. అందులోని 90 వేలరూపాయలు నగదు 2 సవర్లు బంగారు వెండి వస్తువులు అపహరించుకుని వెళ్ళినట్లు గుర్తించారు.దీనిపై కలువాయి ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తిప్ప వాగును పరిశీలించిన అధికారులు

పొదలకూరు అక్టోబర్ 15 (వార్తాప్రభ) మండలంలోని ఆల్తుర్తి గ్రామం వద్ద వున్న తిప్ప వాగు గత రెండ్రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది.ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంగళవారం పొదలకూరు సిఐ రాంబాబు ఎస్ఐ హనీఫ్ స్థానిక అధికారులు నాయకులతో కలిసి వాగును పరిశీలించారు.వాగుకు రెండు వైపుల రాకపోకలు సాగకుండా ప్రొక్లైన్లతో వాగుకి రెండు వైపులా గాడి తీపించారు. మరియు ముళ్లకంచె వేయించారు.గ్రామస్థులకు పశువులు మేపుకునే వారికి పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐఅండ్బీ వర్క్ ఇన్స్పెక్టర్ రియాజ్ పంచాయతి సెక్రటరీ సురేష్ తెదేపా నాయకులు ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ ఖాదర్ బాషా అట్లా శివనారాయణ కొల్లిబోయిన శ్రీనివాసులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10లక్షల 26వేలు చెక్కు అందజేత



కాకినాడ అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)ముఖ్యమంత్రి సహాయ నిధికి కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పలువురు దాతలు సమకూర్చిన రూ.10 లక్షల 26 వేల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజయవాడలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అందజేశారు.ఈ సందర్భంగా కాకినాడ నగర అభివృద్ధి,స్మార్ట్ సిటీ నిధులు మంజూరు కాకినాడ పోర్టు తదితర అంశాలపై చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చర్చించారు.

ప్రాణం ఖరీదు.... గ్లాసు ముందు??

- విచక్షణ రహితంగా మూకుమ్మడి దాడి!!!
- ఘర్షణను అదుపు చెయ్యని బార్ సిబ్బంది!!!
- పోలీసులకు సమాచారం అందించని బార్ యాజమాన్యం!!!

మచిలీపట్నం అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)మచిలీపట్నం ఇటీవల కాలంలో యువత మద్యం సేవించి విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారు. నగరంలో ఓ ప్రముఖమైన బార్ లో జరిగిన మూకుమ్మడి దాడి ఒక మనిషి మృతికి కారణమైంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన స్థానికంగా సంచనం రేకెత్తించింది.కొంతమంది యువకులు విచక్షణ కోల్పోయి భీమవరం చెందిన వ్యక్తి పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడడంతో వ్యక్తి మృతి చెందాడు. సేకరించిన సమాచారం మాత్రమే గోరెళ్ళ వెంకటేశ్వరరావు(40) భీమవరం ఉండి గ్రామస్థుడు. మద్యానికి బానిసైన వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖమైన బార్ లో మద్యం సేవిస్తూ తిరుగుతుంటాడు. ఆ బార్ లో టేబుల్ పై మద్యం సేవిస్తున్న వారి మద్యం దొంగతనంగా తాగి వెళ్ళిపోతాడు.అలానే ఆదివారం సాయంత్రం కొంతమంది యువకులు మద్యం సేవించడానికి బార్ కి వెళ్లారు. యువకులు బార్ లో సెల్ఫ్ సర్వీస్ లో మద్యం తెచ్చుకొని టేబుల్ పై ఉంచి మద్యం సేవిస్తున్నారు. రోజు లాగానే వెంకటేశ్వరరావు ఆ యువకుల తెచ్చుకున్న మద్యం సేవించి వెళ్ళిపోవటంతో కోపద్రకులైన యువకులు అతనిపై దాడి చేశారు. అసలే మద్యం సేవించి ఉండటంతో విచక్షణ కోల్పోయి వెంకటేశ్వరరావు పై విచక్షణ రహితంగా మూకుమ్మడిగా దాడికి పాల్పడటంతో తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. అక్కడకక్కడే కుప్పకూలిపడ్డాడు. వెంకటేశ్వర పై దాడికి పాల్పడిన యువకులను బార్ సిబ్బంది ఆపే ప్రయత్నం చేయకపోవడం, పోలీసులకు బార్ యాజమాన్యం దాడి జరిగే సమయంలో ఎటువంటి సమాచారం అందించకపోవడం వెంకటేశ్వరరావు మృతికి మరొక కారణం? ఘర్షణ జరుగుతున్న సమయంలో పోలీసులకు బార్ యాజమాన్యం ఎటువంటి సమాచారం అందించకపోవడం బార్ సిబ్బంది, యాజమాన్యంపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. బార్ లో వెంకటేశ్వరరావు పై దాడి జరిగిన అనంతరం గుర్తు తెలియని అజ్ఞాత వ్యక్తి పోలీసులకు ఫోన్లో సమాచారం అందించాడు. హుటాహుటిన వెళ్ళిన పోలీసులు దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావు ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా వెంకటేశ్వరరావు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఏది ఏమైనా గ్లాసు మద్యం కోసం ఓ వ్యక్తి పై విచక్షణ రహితంగా దాడి చేయడం తో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మద్యం సేవించిన యువకులు తమ విచక్షణను కోల్పోయి ప్రవర్తించి భీమవరం కు చెందిన వెంకటేశ్వర రావు ప్రాణాలను బలిగొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 93 వ జయంతి వేడుకలు

కంచికచర్ల అక్టోబర్ 15 వార్తప్రభ కంచికచర్ల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణంలోని వంగవీటి రంగా విగ్రహం పక్కన ఉన్న దేవిరెడ్డి శ్రీనివాసరావు కార్యాలయంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం 93 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి పాల్గొని జె పి జె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ.. భారతదేశ అను వైజ్ఞానిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులతో దేశ ఖ్యాతిని విశ్వ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయులు భారతరత్న అవార్డు గ్రహీత, మాజీ రాష్ట్రపతి జె పి జె అబ్దుల్ కలాం అని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కంచికచర్ల (సత్రం బడి) ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు న్యాయని సతీష్, జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు, కంభంపాటి తిరుమలరావు, పెద్దినీడి హరి, జెర్రిపోతుల చంటిబాబు, చిన్నంశెట్టి బాలాజీ, పుప్పాల వేణు, కొఠారి దేవేంద్ర, రోజా రమణి. కంభంపాటి రమాదేవి, కొమ్మా నరేష్, పసుపులేటి గోపి, కోన సుబ్బు, జనసేన పార్టీ జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మందా నాగమల్లేశ్వరరావు

ఇబ్రహింపట్నం అక్టోబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని మాదిగలకు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు విజ్ఞప్తి చేశారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మందా నాగమల్లేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని మాదిగలకు ఇవ్వకపోవడం విచారకరమని, 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వంలోనూ, 2019 వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలోనూ ఎస్సీ కమిషన్ మాలలకు కేటాయించారని అన్నారు.2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు స్థానాలలో మాల మాదిగల కు సమాన అసెంబ్లీ సీట్లు కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించిన నారా చంద్రబాబునాయుడు తప్పకుండా ఈ పర్యాయం ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కేటాయించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.

బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై నేడు 8 మంది బీసీ మంత్రుల సమావేశం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి : అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబు నాయుడు మరో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎన్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. బీసీ డిక్లరేషన్లో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఎనిమిది మంది బీసీ మంత్రుల సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం అయిదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. బీసీ డిక్లరేషన్ లోనూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఎనిమిది మంది బీసీ మంత్రులు సమావేశమవుతున్నట్లు మంత్రి వెల్లడించారు. తనతో పాటు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై ఈ సమావేశంలో చర్చిస్తామని, తీసుకున్న నిర్ణయాలను సీఎం చంద్రబాబు దృష్టికి

తీసుకెళ్తామని వెల్లడించారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలయ్యేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

తాగూర్ గ్రంధాలయంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతోత్సవం

విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ పోటీలు, విజేతలకు బహుమతుల పంపిణీ

విజయవాడ, అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) భారతరత్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విజయవాడ తాకూర్ గ్రంథాలయంలో హైస్కూల్ విద్యార్థులకు ఎలక్ ట్యూషన్ మరియు క్విజ్ కాంపిటీషన్స్ పోటీలను విజయవాడలోని విద్యార్థి వికాస వాహన స్వచ్ఛంద సంస్థ మరియు తాగూర్ గ్రంథాలయం నిర్వహించినది. ఇందులో 127 మంది విద్యార్థులు పైగా పాల్గొన్నారు పోటీల విజేతలుగా జడ్పీహెచ్ఎస్ నున్న ఫస్ట్ ప్రైజ్ చిట్టూరి హైస్కూల్ సెకండ్ క్రైస్తవ విజయం సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామన్ రావు, గ్రంధాలయ అధికారిని రమాదేవి, విద్యార్థి వికాస వాహిని, వ్యవస్థాపకులు కేశవరావు, సెంటర్ అధ్యక్షులు పద్మనాని పాల్గొన్న పద్మ దాసులు విశ్రాంతి ఉపాధ్యాయులు సాంబశివరావు పాల్గొని ఈ కార్యక్రమాలు విజయవంతం చేశారు.

సినిమా టికెట్ ధరలు ఫ్లెక్సిబుల్ విధానంలో ఉంటేనే చిత్ర పరిశ్రమకు మేలు

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వివరించిన ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షులు, పూర్ణా పిక్చర్స్ ఎండీ గ్రంధి విశ్వనాథ్

విజయవాడ : అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) తెలుగు చిత్ర పరిశ్రమకు ఓటీటీతోపాటు సినిమా టికెట్ ధరల విషయంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. సినిమా టికెట్ ధరల విషయంలో ఫ్లెక్సిబుల్ విధానం తీసుకురావాలి. ఈ విధానం ఇతర రాష్ట్రాల్లో కూడా అమలులో ఉంది. ఈ అంశాన్ని పరిశీలించాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షులు, పూర్ణా పిక్చర్స్ ఎండీ గ్రంధి విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి పవన్ కళ్యాణ్ తో విశ్వనాథ్ భేటీ అయ్యారు. పూర్ణా పిక్చర్స్ శత వసంతాల సావనీర్ ప్రతిని పవన్ కళ్యాణ్ కి అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధి విశ్వనాథ్ మాట్లాడుతూ "ఓటీటీలు మాత్రమే కాదు. సినిమా టికెట్ ధరలు ఎక్కువ ఉండటం కూడా సమంజసంగా లేదు అనే భావన కూడా పేద ప్రజలను సినిమాకు దూరం చేస్తోంది. సినిమా రంగాన్ని బతికించడానికి ఫెక్సిబుల్ రేట్ల విధానం తీసుకొస్తే బాగుంటుంది. దీనిపై ఆలోచన చేయాలి. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉంది. కనిష్ఠ, గరిష్ఠ రేట్లను ప్రకటిస్తే సినిమా స్థాయిని బట్టి ఫెక్సిబుల్ రేట్ల విధానంలో ధరలు నిర్ణయించుకుంటారు. చిన్న సినిమాలకు ఈ విధానం వల్ల మంచి కలుగుతుంది. ప్రేక్షకులు కూడా సినిమా హాల్ కు వస్తారు. దీని వల్ల అన్ని స్థాయిల చిత్రాలకు మేలు కలుగుతుందని వివరించారు. ఈ సూచనలు విన్న పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి ఈ వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మూలపాడు విద్యార్థుల ఎంపిక

ఇబ్రహింపట్నం, అక్టోబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):- 2024 - 25 విద్యా సంవత్సరంలో ఎస్జీఎఫ్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయికి ఎంపికైన మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ లో మూలపాడు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కొండపల్లి జడ్పీ బాలుర హైస్కూల్ లో జరిగిన హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో మూలపాడు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. వాలీబాల్ జిల్లా స్థాయికి అండర్ - 17 (బాలుర)లో పదో తరగతి విద్యార్థి జాన్ వెస్లీ, అండర్ - 14 (బాలికలు)లో యు.మేఘన, జస్వంతి, బేబీ రాణి, తనిష్క. హ్యాండ్ బాల్ అండర్ - 14లో బాలికల స్టేట్ మీట్ కు 9వ తరగతి విద్యార్థిని యు.మేఘన ఎంపికైంది. వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు టి.సురేంద్రబాబు, ఎం.డి.వహీదా బేగం, సిహెచ్.శ్రీనివాసరావులను ప్రధానోపాధ్యాయుడు దేవిడ్ రాక్ ఫెల్లర్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

అబ్దుల్ కలాం భావనలు



విజయానికి చిహ్నము
విరమించని ప్రయత్నము
ప్రతికూల తలపులే!
ప్రగతికి అవరోధము
విజయానికి బాటలు
బ్రతుకున అపజయాలు
భవితకవి పాఠాలు
దిద్దును జీవితాలు
మహోన్నత లక్ష్యాలు
సాధనకు మార్గాలు
వ్యూహ నైపుణ్యమే
విజయానికి త్రోవలు
వెలుగు వైపు పయనము
తొలగజేయు అశుభము
కలుగజేయు ఫలితము
మలుపు తిరుగు జీవితము

-గద్వాల సోమన్న
9966414580

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం94వ జయంతి వేడుకలు

హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 15(వార్తాప్రభ)భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందిన భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం. బాపులపాడు మండలం రేమల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నన్నేపాముల లోథర్ పాల్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం చిన్నతనం నుంచి పట్టుదలతో క్రమశిక్షణగా ప్రతి విషయాన్ని పరిశీలించి ఉన్నత స్థితికి ఎదిగారనీ నేటి విద్యార్థులు కలాం జీవిత చరిత్రను చదివి అర్థం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పెద్ద పెద్ద లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని ఆ దిశగా ప్రయత్నం చేయాలని అందుకు ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఒక నిదర్శనమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే వెంకట కుమారి, పరస రాజేష్, డీ పార్థసారథి, వీ రవిబాబు, ఎన్ సువార్చాలా దేవి, బి రాజశేఖర్, డి సునీత తదితరులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

- జిల్లాల్లో 24 గంటలూ ఎపిడెమిక్ సెల్ లు పనిచేస్తాయి
- రాష్ట్ర ఎపిడెమిక్ సెల్ నంబరు 9032384168తో సమన్వయం చేసుకోవాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశాలు
- -ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి వెల్లడి

అమరావతి: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడి వాయుగుండంగా బలపడే అవకాశమున్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమయ్యిందని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె.పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించినందున వైద్య ఆరోగ్య శాఖ తగు ముందస్తు చర్యల్ని తీసుకుందని ఆమె పేర్కొన్నాను. సంబంధిత జిల్లాల్లో ఉన్న ఎపిడెమిక్ సెల్ లు 24 గంటలూ అందుబాటులో ఉంచడంతో పాటు నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశించామని తెలిపారు. పునరావాస శిబిరాల వద్ద ఇప్పటికే వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశారని, ప్రసవానికి వారం రోజుల ముందే గర్భిణిలను ముందుగా నిర్ణయించిన, అన్ని సదుపాయాలున్న ప్రభుత్వాసుపత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారని ఆమె వివరించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో అక్కడి ఎపిడెమిక్ సెల్ నంబరును ప్రజలకు తెలియజేయాలని, రాష్ట్ర ఎపిడెమిక్ సెల్ నంబరు(9032384168)తో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలు సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించామని డాక్టర్ పద్మావతి తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ రూరల్ అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రజలు కోరుకున్న ఎన్ డిఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ మండలం నేమాం, వాకలపూడి, వలసపాకల, రమణయ్య పేట (రాయుడు పాలెం), రమణయ్య పేట (శ్రీ చైతన్య స్కూల్) ప్రాంతాలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,కూటమి నాయకులు, జన సైనికులు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేరళ మహిళ అప్పు తీర్చిన బిలియనీర్

ఆసరా కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కేరళ మహిళకు బిలియనీర్ ఒకరు ఆపన్నహస్తం అందించారు. ఆమె అప్పుకట్టి, మరో పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆయనే లులు గ్రూప్ చైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ . ఈ వ్యాపారవేత్త చూపిన ఉదారతపై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది.

స్థానిక మీడియా కథనాల ప్రకారం.. కేరళలోని నార్డ్

వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు **వార్తా ప్రభ, గన్నవరం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన శ్రీశైలం అఖిల భారత యాదవ సత్రం మేనేజర్ రాగల శివయ్య, యాదవ సత్ర కమిటీ సభ్యులు బాబయ్య, గొర్ల పెద్దరామయ్య, రాగాల ఈశ్వర్ కుమార్, తెల్ల మేకల కోటి తదితరులు **-వార్తా ప్రభ, విజయవాడ**

రాష్ట్ర స్థాయి పోటీలకు గొల్లపల్లి గ్రామ విద్యార్థునులు ఎంపిక

నూజివీడు, అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లి విద్యార్థునులు రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు సెలెక్ట్ అయినారని ప్రధానోపాధ్యాయుని రాధికారాణి తెలిపారు. ఈ రోజు నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన అండర్ 17 బాలికల సెలెక్షన్ లో ముసలి మేఘన 9వ తరగతి ఫాయిల్ విభాగంలోనూ, ఈర్ల జయశ్రీ అనూష 9వ తరగతి సాబర్ విభాగంలోనూ సెలెక్ట్ అయినారు. వీరు సంద్యాల డియస్ఎ స్టేడియం అక్టోబర్ 20 న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు జల్ది లక్ష్మి, మనోహరం, నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి, శిరీష, నారాయణ, రంగారావు పాల్గొన్నారు. తర్ఫీదునిచ్చిన ఫిజికల్ డైరక్టర్ రవీంద్రను మరియు క్రీడాకారులను అభినందించారు.

ఎన్టీఆర్ - చరణ్ ఆకట్టుకోలేదు, అల్లు అర్జున్ ఏం చేస్తాడో..?

టాలీవుడ్ లో అద్భుతంగా డ్యాన్స్ చేసే హీరోలు చాలామందే ఉన్నారు. స్టార్ హీరోలలో యంగ్ టైగర్ ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంటి కథానాయకులు తమ డ్యాన్స్ లతో ఆడియెన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఎంత పెద్ద కష్టమైన స్టెప్పులనైనా, మంచి ఈజ్ తో వేస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో మన హీరోల స్టామినాకి తగ్గ కొరియోగ్రఫీ చేయడం లేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. తెలుగు సినిమాల్లో ఈ మధ్య కొరియోగ్రఫీ చాలా రిపీట్ గా అనిపిస్తోంది. డ్యాన్స్ ల్లో క్రియేటివిటీ, కొత్తదనం ఉండటం లేదు. ఎంత మంచి సాంగ్ పడినా సరే, కొరియోగ్రఫీ విషయంలో మాత్రం నిరుత్సాహానికి గురి చేస్తున్నాయి. ఏవో ఒకటి రెండు పాటలు హిట్ అయ్యాయి తప్పితే, చాలా పాటల్లో డ్యాన్స్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. కొరియోగ్రాఫర్లు తమ హీరో రేంజ్ కు తగ్గ స్టెప్పులు కంపోజ్ చేయడం లేదని అభిమానులు సైతం నిరాశ చెందుతున్నారు.'దేవర 1' సినిమాలో ఎన్టీఆర్ డ్యాన్స్‌లకు మిశ్రమ స్పందన వచ్చింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన 'దావుడి' పాటలో స్టెప్పులు రొటీన్‌గా అనిపించాయి. ఫాస్ట్ బీట్ కు తగ్గట్టుగా తారక్ తన డ్యాన్స్ మూమెంట్స్ తో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నాడు కానీ, కొత్తదనం కనిపించలేదు. చార్ట్ బస్టర్ గా నిలిచిన 'చుట్టమల్లె' పాటలో ఎన్టీఆర్ – జాన్వీ కపూర్ కెమిస్ట్రీ, పిక్చరైజేషన్ ఆకట్టుకున్నాయి. కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ కంపోజ్ చేసిన సింపుల్ స్టెప్స్ మాత్రం ఏమంత గొప్పగా అనిపించలేదు. 'ఆయుధ పూజ' సాంగ్‌లో ఎన్టీఆర్ డ్యాన్స్‌కు ప్రశంసలు దక్కాయి. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన స్టెప్పులు చాలా స్పెషల్ గా ఉన్నాయి. ఇందులో తారక్ డ్యాన్స్ తో పాటుగా తన ఎక్స్ ప్రెషన్స్ తో మెస్మరైజ్ చేసాడు. రత్నవేలు కెమెరా వర్క్ దీనికి అదనపు ఆకర్షణగా నిలిచింది. అదే సమయంలో గణేష్ ఆచార్య 'రా మచ్చా' పాటకు కంపోజ్ చేసిన స్టెప్పులు పెద్దగా ఆకట్టుకోలేదు. కలర్ ఫుల్ విజువల్స్ ఉన్నప్పటికీ, కొరియోగ్రఫీ మాత్రం ప్రభావం చూపలేదు. అయితే 'గేమ్ ఛేంజర్' సినిమాలో రామ్ చరణ్ ఐఏఎస్ ఆఫీసర్ కాబట్టి, ఆయన క్యారక్టర్ కు తగ్గట్టుగా కొరియోగ్రఫీ చేసారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ చిత్రం నుంచి అంతకముందు వచ్చిన 'జరగండి' సాంగ్ డ్యాన్సులకు కూడా మిశ్రమ స్పందన వచ్చింది. శంకర్ మార్క్ గ్రాండియర్ కనిపించినప్పటికీ, ప్రభుదేవా మాస్టర్ కంపోజ్ చేసిన స్టెప్పులు ఏమంత ఎఫెక్టివ్ గా లేవనే కామెంట్స్ వచ్చాయి. ఇక 'పుష్ప 2' సినిమాలో 'పుష్ప పుష్పరాజ్' పాట కొరియోగ్రఫీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. విజయ్ పోలంకి, శ్రేష్టి వర్మ కంపోజ్ చేసిన స్టెప్పులు ఆకట్టుకున్నాయి. 'పుష్ప: ది రూల్' చిత్రంలోని 'సూసేకి' పాటకు గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేయబడిన లిరికల్ సాంగ్ వీడియోని స్పెషల్ గా డిజైన్ చేశారు. ఇందులో అల్లు అర్జున్ – రష్మిక మందన్నలతో ఎలాంటి డ్యాన్సులు వేయించాడో చూడడానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలో 'పుష్ప 1' లో గణేష్ ఆచార్య వర్క్ చేసిన 'దాక్కో దాక్కో మేక' 'ఊ అంటావా మావా' పాటలు పెద్ద హిట్ అయ్యాయి. ఇప్పుడు సెకండ్ పార్ట్ పాటల్లో డ్యాన్స్ ఎలా ఉంటుందో? బన్నీ ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారో చూడాలి.

అలియాభట్ కెరీర్ లో అతిపెద్ద డిజాస్టర్!

కొంతకాలంగా అలియాభట్ బాలీవుడ్ లో ఎదురు లేకుండా దూసుకుపోతుంది. వరుసగా విజయాలు అందుకుంటూ ఓ బ్రాండ్ బ్యూటీగా మారిపోయింది. గంగుబాయి కతియవాడి నుంచి ఎక్కడా ఎదురు లేదు. ఆర్ ఆర్ ఆర్, డార్లింగ్స్, బ్రహ్మాస్త్రపార్ట్-1, రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ ఇలా ఈ సినిమాలన్నీ భారీ ఓపెనింగ్స్ తో అదర గొట్టిన చిత్రాలే. లాంగ్ రన్ లో కొన్ని సినిమాలు ఆశించిన ఫలితాలు రానప్పటికీ విమర్శలైతే తెచ్చి పెట్టలేదు. అయితే అలియాభట్ తాజా చిత్రం జిగ్రా బాక్సాఫీస్ వద్ద తుస్ మన్నట్లే కనిపిస్తోంది. అలియాభట్ కెరీర్ లో అతి పెద్ద ఫ్లాప్ చిత్రంగా కనిపిస్తుంది. ఆమె పదేళ్ల కెరీర్‌లో ఇదే అత్యల్ప బాక్సాఫీస్ కలెక్షన్ అని బాలీవుడ్ ట్రేడ్ విశ్లేషకులు పేర్కొన్నారు. తొలి రోజు అంచనాలను అందుకోవడంలో విఫలమైన జిగ్రా. దసరా పండుగ సమయంలో కాస్త ఊపందుకుంది కానీ ఆ తర్వాత పడిపోయింది. ఈ సినిమా నికర కలెక్షన్ రూ. తొలిరోజు 4.55 కోట్లు, రెండో రోజు 6.55 కోట్లు, మూడో రోజు 5.7 కోట్లు మాత్రమే. ఇప్పుడు పూర్తిగా థియేటర్ ఆక్యుపెన్సీ పడిపోయింది. ఈ సినిమాతో పాటు రిలీజ్ అయిన విక్కీ విద్యా కా వో వాలా మెరుగైన ఫలితం అందుకుంటుంది. మొదటి మూడు రోజుల్లో వరుసగా రూ. 5.5 కోట్లు, రూ. 6.9 కోట్లు , రూ. 6.4 కోట్లతో థియేటర్ ఆక్యుపెన్సీ ఎంతో మెరుగ్గా ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో జిగ్రా పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

సైబర్ క్రైమ్ బ్రాంచ్ అంబాసిడర్ గా సినీ నటి రష్మిక మందాన..

హైదరాబాద్: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి) సినీ నటి రష్మికను ప్రస్తుతం భారత ప్రభుత్వం సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి అంబాసిడర్‌గా నియమించింది.. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎంతగా పెరిగాయో అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా యుగంలో ఏది ఫేక్.. ఏది నిజం అన్నది తెలుసుకోవడమే కష్టంగా ఉంది. వ్యక్తి ప్రైవసీకి స్వేచ్ఛ లేదు. వ్యక్తిగత సమాచారం అంతా బయటకు వెళ్తోంది. సైబర్ నేరగాళ్ల ఆగడాలు శ్రుతి మించి పోతోన్నాయి. అందరికీ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం నూతన కార్యక్రమం చేపట్టింది. ఆ కార్యక్రమానికి రష్మికని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు.ఈ మేరకు రష్మిక ఓ వీడియోని షేర్ చేసింది.. 'నా డీప్ ఫేక్ వీడియోని బాగా వైరల్ చేశారు. ఆ ఫేక్ వీడియోని క్రియేట్ చేసి ట్రెండ్ చేశారు. అదొక సైబర్ నేరం. అప్పుడు ఈ సైబర్ నేరాలకు వ్యతిరేకంగా నిలబడాలని, వీటిపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నాను..అందుకే, నేను భారత ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాను. మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ఆధ్వర్యంలో ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పని చేస్తుంది. ఆ ఐ4సీ సంస్థకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటున్నాను. సైబర్ నేరగాళ్లు ఎటు నుంచి ఎలా దాడి చేస్తారో చెప్పలేం.. అందరూ జాగ్రత్తగా ఉండాలి.. అందరూ కలిసి కట్టుగా పోరాడి.. సైబర్ నేర రహిత భారత్‌ను క్రియేట్ చేద్దాం అంటూ రష్మిక చెప్పుకొచ్చింది. తనకు జరిగింది ఇంకొకరి జరగకుండా సైబర్ నేరాలపై అవగాహన పెంచడానికి ముందుకు వచ్చిన రష్మికను ఈ వార్త చూసిన చాలా మంది ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు..

జర్నలిస్టు పిల్లలకు ప్రవేటు స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలి.

గుంటూరు జిల్లా కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి.

గుంటూరు అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఐఏఎస్ నీ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధి ని కాంక్షిస్తూ గౌరవప్రదమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేషన్ కార్డు కలిగి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల లో పనిచేస్తూ చాలిచాలని జీతాలతో ఆర్థికంగా వెనుకబడి సమాజ శ్రేయస్సుకై ముందుకు సాగుతున్న నేపథ్యంలో జర్నలిస్టు పిల్లల భవిష్యత్తు నిమిత్తం వారి యొక్క చదువు కొరకు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వంలో పాత్రికేయుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి అన్ని ప్రైవేటు పాఠశాలలో పాత్రికేయ జర్నలిస్టుల పిల్లలకు 50% డిస్కౌంట్ అందించడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో దీనిని అమలు చేయకపోవడం వల్ల అనేకమంది జర్నలిస్టు మిత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని అప్పులు బాధలతో ఇబ్బంది పడుతున్న పడిన సందర్భాలు అనేకం ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టు పిల్లల చదువు నిమిత్తం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ అందించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి జర్నలిస్టుల యొక్క సంక్షేమం కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ కనపర్తి రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్, వేముల రాజేష్, కొండవీటి పుల్లారావు, మహేష్ వరదల, సుధీర్, సయ్యద్ కరిముల్ల, యం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సీఎం మార్పు తప్పదా...

కర్ణాటక రాజకీయాలు కూడా నాటకాలను మరిపిస్తుంటాయి. పార్టీలు ఏవైనా ముఖ్యమంత్రి పాత్రలు మారుతుంటాయి. గత రాజకీయ చరిత్ర పరిశీలిస్తే గత నాలుగు దశాబ్దాల్లో రెండేళ్లు తక్కువగా ప్రతి కొత్త ప్రభుత్వం అలజడులతోనే బాధ్యతలు స్వీకరించడం పరిపాటి. అవినీతి ఆరోపణలు, రాజకీయ అస్థిరత, నాయకత్వానికి సవాళ్లు, తదితర అంశాలు అస్తవ్యస్థ పాలనకు దారి తీస్తున్నాయి. ఓటర్ల నుంచి స్పష్టమైన తీర్పును సాధించినప్పటికీ సిద్దరామయ్య 16 నెలల ప్రభుత్వం అనేక విధాలైన సవాళ్లు, ఒడిదుడుకులకు గురవుతోంది.1980 అప్పటి రామకృష్ణ హెగ్డే ప్రభుత్వానికీ ఇదే గడ్డు పరిస్థితి ఎదురైంది. ఆ తరువాత 1989 94 మధ్య ఐదేళ్లలో ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మారారు. ఇది జనతాదళ్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దారి చూపించింది. మళ్లీ 199499 మధ్యకాలంలో చీలికలు తలెత్తాయి. తరువాత ఎస్ఎం క్రిష్ణ సారథ్యంలో 1999 నుంచి 2004 వరకు కాంగ్రెస్ పాలనా కాలంలో కన్నడ కంఠీరవగా పేరొందిన నటుడు రాజ్‌కుమార్‌ను గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కిడ్నాప్ చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ట తెచ్చిపెట్టింది. ఆ తరువాత బిజెపి సంకీర్ణ ప్రభుత్వం 2004 నుంచి 2008 వరకు పగ్గాలు చేపట్టినా అస్థిరతకు గురై ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. 2008 నుంచి 2013 వరకు ఇండిపెండెంట్ల మద్దతుతో మనుగడ సాగించింది. 2013 నుంచి 2018 వరకు సిద్దరామయ్య నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మరో ఐదేళ్లు సంకీర్ణ ప్రభుత్వంతో ముగ్గురు ముఖ్యమంత్రులు పీఠమెక్కవలసి వచ్చింది.2018 నుంచి 2023 వరకు మార్పులు కొనసాగాయి. ఇప్పుడు అదే చరిత్ర మళ్లీ తిరిగి రాయవలసిన సంకేతాలు కనిపిస్తున్నాయి. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూమి కేటాయింపు కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కూరుకుపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు ఎదురవుతున్నాయి. ముద్దాయిగా ప్రభుత్వం ప్రజల ముందు తలవంచాల్సి వస్తోంది. రాష్ట్ర నాయకత్వ మార్పు విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుందని పార్టీలోని కొందరు చెబుతున్నారు. ఈలోగా అనేక ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. ఈ సమయంలో ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గిందన్న అభిప్రాయం రాకూడదని కాంగ్రెస్ అధిష్ఠానం సష్టమైన విధానంతో ఉంటోంది. సుస్థిర ప్రభుత్వం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రయత్నిస్తోంది.అయినా ప్రభుత్వాన్ని కలవరపెడుతున్న అంతర్గత సవాళ్లను ముందు పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవప్రదంగా తప్పుకోవడం మొదట జరగాలి. రెండవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సిద్దరామయ్య ఇదివరకటి నాయకుల కన్నా కాంగ్రెస్ రాజకీయాల్లో తన ప్రత్యేక శైలిని కనబరిచారు. ఆయన వెనుకబడిన వర్గాల్లో అహింద (కన్నడ మైనార్టీ వర్గాలకు, వెనుకబడిన తరగతులకు, దళితులకు సంకేతం) నాయకుడు. రాజకీయంగా బడుగు వర్గాలనన్నిటినీ ఒకే తాటిపైకి తీసుకురాగల సమర్థుడు. అందుకనే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఆయనపై కచ్చితమైన అంచనా వేసింది. ఇవే అంశాలు మళ్లీ ఆయన 2023లో ముఖ్యమంత్రిగా రావడానికి దోహదం చేశాయి. అయితే గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు సిద్దరామయ్య ఉనికికి దెబ్బతీశాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అత్యంత జాగ్రత్తగా వ్యూహాన్ని అమలు చేయడం అవసరం.డిప్యూటీ సిఎం డికె శివకుమార్ రేసులో లేకుండా అసలైన వారసుడుగా తనకు తాను భావించుకుంటున్నారు. పార్టీ అధిష్ఠానం తననే ఎంపిక చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రంలో మరికొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తాము ముఖ్యమంత్రి పదవికి అర్హత కలిగిన గట్టి అభ్యర్థులమన్న ఆశల పల్లకీలో ఊరేగుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఖరి కీలకమవుతుంది. అధికార కాంగ్రెస్ తనకు తానే ఏమీ చేయలేని సందిగ్ధంలో పడితే, దీన్ని అవకాశంగా తీసుకుని ప్రధాన విపక్షం బిజెపి, అసెంబ్లీలో బలబలాల్లో చీలిక తీసుకురాడానికి ఎత్తుగడలు వేయవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంభవించిన ఓటమి నుంచి బిజెపి ఇంకా కోలుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను బిజెపి సాధించగలిగినా 2019 నాటి ఫలితాలతో పోలిస్తే ఆమేరకు అంతగా రాలేనట్టే. రాష్ట్ర బిజెపిలో వర్గరాజకీయాలు బాహాటంగానే బయటపడుతున్నాయి. బిజెపి కేంద్ర నాయకత్వం ఇందులో జోక్యం చేసుకుని మధ్యవర్తిత్వం వహించడానికి ఇష్టపడటం లేదు. మరో ముఖ్య విషయం జెడిఎస్‌తో పొత్తు రాష్ట్ర బిజెపికి సంకటంగానే తయారైంది.

నేటి నుంచి గొర్రెలు,మేకలకు నట్టల నివారణ కార్యక్రమానికి శ్రీకారం

విజయవాడ/మైలవరం, అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి): జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గొర్రెలు,మేకలకు ఉచితముగా సామూహిక నట్టల నివారణ మందు వేయడం జరుగుతుం దని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. నట్టల నివారణ మందు వేయడం ద్వారా జీవాల బరువు పెరిగి,మరణాలు తగ్గుతాయన్నారు. రక్తహీనత నివారించ బడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. నట్టల నివారణ ముందు ను జిల్లాలోని ప్రతి పశు వైద్యశాలలోనూ అందుబాటు లో ఉంచడం జరిగిందన్నా రు.15 రోజు ల కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా మందులను వేయడం జరుగుతుందని జిల్లాలోని గొర్రె, మేకల పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు హనుమంత రావు ఆ ప్రకటనలో కోరారు.

ఒకే కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు బడా బీసీ నేతలు

విస్సన్నపేట అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో పల్లె పండుగ ఉత్సవ మహోత్సవ వారోత్సవాలలో పలు సిసి రోడ్ల నిర్మాణాలకు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేశారు. ఇదే కార్యక్రమంలో టిడిపి పార్టీకి బ్యాక్ బోన్ అయిన బీసీ నేతలు మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, మండల కార్యదర్శి అరిగే శ్రీనివాసరావులు ఒకే కార్యక్రమంలో పాల్గొనడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

వీరవల్లి భవిత కేంద్రం ఆధ్వర్యంలో వాక్ థాన్

హనుమాన్ జంక్షన్: అక్టోబర్ 15(వార్తాప్రభ)ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా డిస్లెక్సియా అవగాహనా కార్యక్రమం జరుగుతుంది . దీనిలో భాగంగా 14వ తేది నుండి 18వ తేది వరకు అభ్యసనా లోపాలపై అవగాహనా వారం భవిత కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా 15వ తేదీన మండల స్థాయిలో వీరవల్లి భవిత కేంద్రం ఆధ్వర్యంలో "వాక్ థాన్ " ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 2 బి. సురేష్ కుమార్ ,స్కూల్ ప్రధానో పాధ్యాయిని ఎం.ఉషారాణి, భవిత కేంద్రం ఐ. ఈ. డి టీచర్లు పి. చంద్రకళ, కె. సుశీల జె. నాగమణి, ఏ ఎన్. ఎం నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

ఎనస్తీసియా పట్ల పేషెంట్లకు అవగాహన కల్పించాలి- డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్

హనుమాన్ జంక్షన్: అక్టోబర్ 15(వార్తాప్రభ)అనేస్తేసియా పట్ల ప్రజల్లో అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనేస్తేసియాలాగిస్ట్ రాష్ట్ర అకాడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ అన్నారు. అక్టోబర్ 16 అనేస్తేసియా డే సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16 న మస్సచూసిట్స్ జనరల్ హాస్పటల్ లో ఈదర్ ద్వారా మొదటిసారి WTG మోర్టన్ అనేస్తేసియా ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఆనాటి నుండి ప్రపంచంలోని అన్ని దేశాలలో అక్టోబర్ 16 వ తేదీన వరల్డ్ ఎనస్తేసియా డేని సెలబ్రేట్ చేసుకుంటున్నామని డాక్టర్ ఉప్పులేటి తెలిపారు. ఆపరేషన్ సమయంలో పేషెంట్లు అనేస్తేసియా గురించి బయపడ్తుంటారని దానిని తొలగించాల్సిన బాధ్యత డాక్టర్ గా మనపై ఉందని ఉప్పులేటి అన్నారు. ఈ సందర్భంగా అన్ని సిటీ బ్రాంచ్ లలో సి పి. ఆర్, కార్డియో పుల్మొనరీ రేసుస్సీటేషన్ మీద COLS కంప్రెషన్ ఒక్కటే లైఫ్ కి సపోర్ట్ అని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఐ. ఎస్. ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ , సెక్రెటరీ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి చుసించారు. వరల్డ్ ఎనస్తేసియా డే కార్యక్రమాల్లో డాక్టర్ చక్రారావు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలబాబు, డాక్టర్ రాగూర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ ఆళ్ల ప్రశాంతి వివిధ ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని డాక్టర్ ఉప్పులేటి తెలిపారు.

ప్రజాదర్బార్ కు విన్నపాలు వెల్లువెత్తాయి

- తంగిరాల సౌమ్య చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి అనూహ్య స్పందన
- సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడుఅక్టోబరు 15 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం ఉదయం వీరులపాడు మండలం అల్లూరు పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి నుంచి సౌమ్య వినతులు స్వీకరించారు. వారి సమస్యలు ఓపిగ్గా విన్న ఆమె వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధునీకరణ

- ఎక్స్ రే , ఆధునిక పరికరాలు ఏర్పాటు

కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : పిఠాపురంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సీహెచ్సీ) ఆధునికీకరించడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. పిఠాపురం సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేసిన ఎక్స్ రే మిషన్ ఇతర వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేనా నాయకులు మర్రిడ్డి శ్రీనివాసు, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు,ఆసుపత్రి సిబ్బందితో కలిసి రెబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.సీహెచ్సీ అవుట్ పేషెంట్ వివరాలు,ప్రస్తుత ఆసుపత్రి అవసరాలు, మరుగుదొడ్ల పరిస్థితి, తాగు నీరు ఇతర సదుపాయాలు వంటి వివరాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రసతి విభాగం వార్డును, అందులోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే సూచనలు మేరకు పిఠాపురం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్సీని అన్నివిధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నిత్యం నమోదవుతున్న ఓపీ సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిని ఆధునికరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం,సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.15 లక్షలతో ఎక్స్ రే మిషన్ సమకూర్చిందన్నారు. నేటి నుంచి ఎక్స్ రే సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సీహెచ్సీని ఏరియా ఆసుపత్రిగా ఆధునికరించేందుకు అవసరమైన ప్రతిపాదనని సిద్ధం చేయడం జరిగిందని,ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి జిల్లా కలెక్టరు తెలిపారు. సీహెచ్సీ లో అవసరమైన రోడ్లు, భవనాల మరమ్మత్తులు మెయింటినెన్స్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వీటితో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమైన 38 అంశాలకు గుర్తించామన్నారు.ఈ పనులను రానున్న దీపావళి నాటికి ఒక్కొక్కటి కొలిక్కి తీసుకురావడం జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇందులోని 9 పనులను గత రెండు రోజుల క్రితమే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు. వచ్చే మూడు నెలలో ఈ 38 అంశాలను ప్రభుత్వం, సీఎస్ ఆర్ నిధుల సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సీహెచ్సీ సూపరిండెంట్ డా.సుజాత,పిఠాపురం కమిషనర్ కనకారావు, తహశీల్దారు వివి.గోపాల కృష్ణ,కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కాకినాడ జిల్లా యూనిట్ హెడ్ సీహెచ్.శ్రీనివాస రావు,జీఎం హెచ్ఆర్ పి.పద్మనాభం,సీఎస్ఆర్ మేనేజర్ కె.వంశీ కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శించిన తిరువూరు వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్

విస్సన్నపేట,అక్టోబరు 15 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో దళితవాడకు చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వైసీపీ నేత గొర్రె లాజర్ అనారోగ్య కారణాలతో ఆరోగ్య సేవలు పొంది తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ పరామర్శించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో దయామయుడైన ఆ దేవుని కృపతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని స్వామి దాస్ చెప్పారు.రాబోయే పంచాయితీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో తమ సలహాలు సంప్రదింపులు వైసీపీ పార్టీకి కావాలని సంపూర్ణ ఆరోగ్యం గా గతంలో ఉన్న విధంగానే ఎన్నికల సమయంలో వైరి వర్గాల గజకర్ణ గోకర్ణ టక్కు టమారా విద్యులకు వారి ఎత్తుకు పైఎత్తులు వేసేందుకు రాజకీయ పతక రచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, జిల్లా నాయకులు ప్రకాష్ ,పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, ఫిలిప్, మేకల రవి, డాక్టర్ దాస్, కోట శ్రీను, రెడ్డి శేషగిరిరావు, అబ్బినేని హరి బాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ములు పేట-కుంభాభిషేకం రోడ్డు అభివృద్ధి చేయాలి

కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : కాకినాడ నిత్యం రద్దీగా ఉండే దుమ్ముల పేట నుండి కుంభాభిషేకం రేవు వరకు ఉన్న రోడ్డు గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక ఈత కొలనును తలపిస్తున్న వైనం.ఈ సమస్యపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం స్థానిక నాయకులు తుమ్మల రమేష్ ఆధ్వర్యంలో కాకినాడ పోర్టు అధికారి శ్రీ ధర్మశాస్త్రకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ మాట్లాడుతూ కాకినాడ దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రేవు వరకు కూడా రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్నదని నిత్యం మత్స్యకారులు వేటకు వెళుతూ ఆరోడ్డుపై ప్రమాదాలు గురువుతున్నారని అదేవిధంగా మోటార్ వాహనాలు ఎన్నో దెబ్బతింటున్నాయని గత ప్రభుత్వం ఈ రోడ్డును చాలా నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని మా ప్రియతమ నాయకులు వనమాడి కొండబాబు ఈ విషయాన్ని మా అధినేత నారా చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ల దృష్టిలో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగి రాజు, చౌడుపల్లి సతీష్,తుమ్మల కొండలరావు, కే.ఎన్.ఆర్,వై.ఎన్.ఆర్, యాకోబు వినాయకుడు కిరణ్ బుజ్జి అప్పారావు గంపల లక్ష్మణరావు, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నందిగామ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ.ఆకుల హనుమంతరావు (రంగ) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది.ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు సంబంధించిన అనేక సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను నిలదీశారు. కొంతమంది అధికారులు సమావేశానికి గైర్హాజరు అవ్వటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానంగా విద్యుత్తు,తాగు,సాగు నీటిపారుదల, రహదారుల అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పందించని వైనం పై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చెందారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, ఆయాశాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సీడ్ కంపెనీలు రైతులకు అగ్రిమెంట్స్ ఇవ్వాలి..

- చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలి..
- పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి..
- రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనలు..
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సు నిర్ణయం..

నూజివీడు,అక్టోబరు 15 (వార్తాప్రభ) : మొక్కజొన్న విత్తన రైతులకు విత్తన కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలని, చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం నూజివీడు లోని సుందరయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు అధ్యక్షత వహించారు. పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న సీడ్ సీజన్ ప్రారంభమైందని, రైతులకు కంపెనీల నుండి ఆర్గనైజర్ల ద్వారా విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అయితే కంపెనీలు రైతులకు ఎటువంటి అగ్రిమెంట్స్ ఇవ్వకపోవడం వలన మోసాలకు గురై విత్తన రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గానీ, వ్యవసాయ శాఖ గానీ విత్తన కంపెనీల మోసాలు అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని విమర్శించారు. విత్తన కంపెనీ ప్రతినిధులతో వెంటనే జాయింట్ మీటింగ్స్ ఏర్పాటు చేసి రైతులకు కంపెనీలు అగ్రిమెంట్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై అందించాలన్నారు. ఈ-క్రాప్ నమోదులో విత్తన పంటగానే నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు మేలు జరిగేలా సమగ్ర విత్తన చట్టం తీసుకురావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమగ్ర విత్తన చట్టం తీసుకురావడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అయితే అందుకు తగిన నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. గత టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయాంలో రైతులు పోరాటాలు చేసినా పట్టించుకోకుండా మాయ మాటలు చెప్పి తప్పించుకున్నారని గుర్తు చేశారు. భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు చేపట్టకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలన్నారు. నూజివీడు పెద్ద చెరువు గండి వలన పంట భూములలో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నూజివీడు మామిడికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయిల్ పామ్ టన్ను గెలలకు రూ.18వేలు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.పత్తి, మిర్చి, అపరాలు తదితర పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. రాజు మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలే మార్గమన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రక్రియను నిలుపుదల చేయాలని, గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 22ను రద్దు చేయాలన్నారు. రైతులు చేసే అన్ని ఆందోళనలకు సిఐటియు సంఘీభావం ప్రకటిస్తోందన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు సిహెచ్. నాగరాజు రైతాంగ సమస్యలపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సదస్సులో నూజివీడు,ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు చెందిన రైతు సంఘం నాయకులు పి.బోసు, ఎం.లెనిన్, బి.రాంబాబు, సిహెచ్. శ్రీనివాసరావు, కె.వీర వెంకయ్య, మణి రాజు, తాతారావు,ఎం.చౌరీ, కె. ప్రసాద్, పి.శ్రీనివాసరావు, బి. గోవర్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహిళ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి

విస్సన్నపేట,అక్టోబరు 15 (వార్తాప్రభ) : స్థానిక మండల తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి రోడ్డు ప్రమాదానికి గురికావడంతో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆమెతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాను నమ్మిన వారిని తనను నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా ఉండటమే కాకుండా విలువలకు విశ్వసనీతకు అద్దం పడుతూ నియోజకవర్గం యావత్తు తమ వసుధైక కుటుంబం వలె భావించి ముందడుగు వేసే మహోన్నత వ్యక్తిగా ఆయన అడుగులు వేయడం జరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణ వరద బాధితుల సహాయం దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు రహదారుల శంకుస్థాపనలు ప్రతి అంశం పైన పట్టు సాధిస్తూ సేవే లక్ష్యంగా అడుగులు వేసే తిరువూరు నియోజకవర్గ దళిత జ్యోతిగా విరాజల్లటం గతంలో ఏ శాసనసభ్యుడు కూడా గుర్తింపు తెచ్చుకొని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్నీ తానే రథసారథిగా జనరంజక పాలనను అందిస్తూ విజయపథంలో నడిపిస్తున్న వన్ అండ్ ఓన్లీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు సువర్ణాక్షరాలతో లిఖించబడే చరిత్రను సృష్టించే మరపురాని మరువలేని విద్యావంతుడు వినయ శీలి డాక్టర్ కొలికపూడి ప్రతి అడుగు ఒక విప్లవాత్మకమైన అడుగుగా ప్రతి ఒక్కరిని ఆశ్చర్య చకితులను చేస్తుందని అందరూ అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీలిపూడిలో డిస్లెక్సియా అవగాహన పాదయాత్ర

కృత్తివెన్ను,అక్టోబరు 15 (వార్తాప్రభ) : మండలంలోని ఎంపీపీఎస్ నీలిపూడి నందు గల భవిత కేంద్రం లో డిస్లెక్సియా అవగాహనా మాసం సందర్భాన్ని పురస్కరిం చుకొని డిస్లెక్సియా అవగాహన సదస్సును కృత్తివెన్ను మం డల ఎంఈఓ 2 మరియు ఐ ఈ ఆర్ పీ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అంతే కాక డిస్లెక్సియా అవగాహన పాదయాత్రను గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2...ప్రసాద్ మాట్లాడుతూ డిస్లెక్షియా లక్షణాలు కలిగినటువంటి పిల్లలు వయసుకు తగిన స్థాయి కంటే తక్కువ స్థాయిలో చదువుతారని చదవడం మరియు రాయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పదాల యొక్క స్పెల్లింగ్స్ ను గుర్తించటం వారికి కష్టతరమవుతుందని ఇటువంటి లక్షణాలు కలిగిన పిల్లలను త్వరితగతిన గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఐ ఈ ఆర్ పీ వరుణ్ బాబు మాట్లాడుతూ డిస్ లెక్సియాతో బాధపడే పిల్లలు బిగ్గరగా చదవడంలో ఇబ్బంది ఎదుర్కొంటారని, అక్షరాల ఆకృతిలో గల మార్పులను గుర్తించలేరని, కథను లేదా సంఘటనలను సంగ్రహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని .... ఈ వ్యాధితో బాధపడే పిల్లలను చిన్నప్పటి నుంచే గుర్తించి సకాలంలో వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఆశించిన స్థాయిలో అభివృద్ధిని డిస్లెక్షియా లక్షణాలు కలిగిన పిల్లలలో చూడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ 2 మరియు ఐఇఆర్పి లతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, సహోపాధ్యాయులు శంకర రావు, సి ఆర్ పి తంబి బాబు,ఆయాలు మరియు తల్లిదండ్రులుపాల్గొన్నారు.

దాతలు సహకారం అవసరం

ఆగిరిపల్లి, అక్టోబరు 15 (వార్తాప్రభ) : సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి చేయూత అందించడానికి దాతల ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ వి. విజయ రామరాజు అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో ప్రముఖ సంఘ సేవకురాలు మొవ్వ శారద, ఆమె భర్త కొత్త రవీంద్ర బాబు పేరున ఆర్థిక సహాయముతో జిల్లాలోని రమణక్కపేట కు చెందిన ఎన్. మౌనిక, సింగన్న గూడెం కు చెందిన సి.హెచ్. మేఘన, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు కు చెందిన డి. శిరీష, జి. కొండూరు కు చెందిన ఎ. ప్రియాంక లకు కృత్రిమ కాళ్ళను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను ఉచితముగా అందచేయుటకు సహకరిస్తున్న దాతలు కాకరాల శంకర్ రావు తదితరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్ మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ వి.ఎన్. మస్తానయ్య, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సి. ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా కు ఘన నివాళులర్పించిన బార్ అసోసియేషన్

విజయవాడ, అక్టోబరు 15 (వార్తాప్రభ) : బెజవాడ బార్ అసోసియేషన్ హాల్ లో భారతదేశ పారిశ్రామిక వేత్త, కీ.శే. రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి బి ఏ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగల శివరామ ప్రసాద్ రాజా, సంపర శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఒగ్గు గావాస్కర్, అల్లం పద్మనాభం, జే క్లౌడియా చక్రవర్తి, రజాక్,బాపిరాజు, మధుబాబు, బి బి ఏ ట్రెజరర్ ఎన్ సుబ్రహ్మణ్యం, రమేష్ తదితర సీనియర్ మరియు యువ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశం వ్యాపార దిగ్గజాన్ని కోల్పోయిందని అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన టాటా లాంటి వారు అరుదనీ, దేశానికి ముందు చూపుతో 100 సంవత్సరాలు భవిష్యత్తును ముందే అధ్యయనం చేసి కావలసినటువంటి పారిశ్రామిక ఉత్పత్తులను భారతదేశానికి అందించిన ఖ్యాతి ఆయనకు దక్కుతుందన్నారు. మార్గదర్శకుడిగా, పద్మవిభూషణ్, పద్మభూషణ్ అవార్డులు పొందిన రతన్ టాటా సేవలు చిరస్మరణీయమాన్నారు. టాటా గ్రూప్ వారసత్వాన్ని రతన్ టాటా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారన్నారు..

డీఎస్సీ ఉచిత శిక్షణకు ఈ నెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు

విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ అందించడం జరుగుతుందని.. ఇందుకు https://jnanabhumi.ap.gov.in/ (జ్ఞాన భూమి) వెబ్సైట్ ద్వారా ఈ నెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కూడా ఆయా సచివాలయాల్లో జరగాల్సి ఉంటుందని.. ఈ నెల 27న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్ అభ్యర్థులను అర్హత ప్రకారం ఉచిత శిక్షణకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్న నేపథ్యంలో ఎంప్యానెల్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డీఎస్సీ రిక్రూట్మెంట్లకు శిక్షణ ఇచ్చి ఉండటం, గత డీఎస్సీ నియామకాల్లో కనీసం వంద మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందియుండటం తదితర అర్హతలు ఉండాలన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ డాక్యుమెంట్ నెం.757795ను ఏపీ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్లో అప్లోడ్ చేయడం జరిగిందని.. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు ఈ నెల 21లోగా ఈ డాక్యుమెంట్ను చేసుకోవాలని సూచించారు.

సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

కంకిపాడు,అక్టోబరు 15 (వార్తాప్రభ) : కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో 40 లక్షలు నిధులు తో 680 మీటర్ల దక్షిణం వైపు కాలువ కట్ట రోడ్డు నిర్మాణ పనులకు పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ ప్రసాద్ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఈడుపుగల్లు గ్రామంలోని సిసి రోడ్లు మరియు బిటి రోడ్లు నిర్మాణానికి 1. 60 లక్షలు నిధులు కేటాయించామన్నారు. గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు గుర్తించి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా, గ్రామ సర్పంచ్ ఇంద్రాణి, ఎంపీడీవో అనూష, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎస్.రవీంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్, రంగారావు, పులి శ్రీను, వెంకటేశ్వరరావు, షకార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిస్సైల్ మాన్ జయంతి వేడుకలు

కృత్తివెన్ను,అక్టోబరు 15 (వార్తాప్రభ) : భారత మాజీ రాష్ట్రపతి ,భారత రత్న శ్రీ ఏ పి జె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ఇస్రో లో ఏరో స్పేస్ ఇంజినీర్ గా పనిచేసి క్షిపణి శాస్త్ర వేత్తగా భారత్ మిస్సైల్ మాన్ గా పేరుగాంచిన అబ్దుల్ కలామ్ యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శకుడు గా నిలచాడని అన్నారు. 1981 లో పద్మ భూషణ్ 1990లో పద్మ విభూషణ్,1997 లో భారత రత్న అవార్డులతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించినదని ,40 విశ్వ విద్యాలయాలలో 7 గౌరవ డాక్టరేట్లు ను పొందారని అన్నారు. ఈ కార్య క్రమంలో యేసు బాబు, జె రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

సీప్తే నిర్మించండి మహాప్రభో

విస్సన్నపేట,అక్టోబరు 15 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో దళితవాడ ఎంట్రెన్స్ నందు రహదారి దెబ్బతినడంతో రైతులు తమ ట్రాక్టర్లతో వ్యవసాయ పనులు చేసుకునేందుకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని సర్వత్రా అంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన సప్త ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముసునూరు మండలంలో రోడ్లు,డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

● గృహ నిర్మాణ,.సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

● సాధారణ వ్యక్తిలా ఆరుబయట అరుగుమీద కూర్చొని, ప్రజల సమస్యలను అడిగితెలుసున్న మంత్రి

ముసునూరు, అక్టోబరు 15 (వార్తాప్రభ) : ముసునూరు మండలం త్రాగునీరు, డ్రైనేజ్, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ప్రజలకు హామీ ఇచ్చారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలో 15. 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 5 సిసి రోడ్ల పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, రోడ్లు పాడై పోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేదని ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయత్రీ రాజ్ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. పాడైన రోడ్ల స్థానంలో కొత్తగా రోడ్లు నిర్మిస్తానని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయడమే 'పల్లె పండుగ' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఇళ్లవద్దకు వెళ్లిన మంత్రి పార్థసారథి సాధారణ వ్యక్తిలా వారి ఆరుబయట గట్టుపై కూర్చొని వారి సమస్యలను మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకోవడం చూసిన ప్రజలు మంత్రి నిరాడంబరతను చూసి ఆశ్చర్యపోయారు. అనంతరం గ్రామంలోని షిర్డీ సాయిబాబా దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. దేవాలయ చైర్మన్ పి . నరసింహారావు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 50 వేల రూపాయల విరాళాన్ని మంత్రి పార్థసారథికి అందించారు. ఈ సందర్భంగా నరసింహారావును మంత్రి పార్థసారథి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల అధికారులు, కూటమి నాయకులు , గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పుల్లూరులో 'పల్లెపండుగ'

● సీసీ రోడ్ల కు ఎంఎన్ఆర్ఇజిఎస్ నుంచి రూ.50 లక్షలు మంజూరు

● సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వసంత

మైలవరం (పుల్లూరు),అక్టోబరు 15 (వార్తాప్రభ) : మండలంలోని పుల్లూరు గ్రామంలో మంగళవారం 'పల్లెపండుగ' వాతావరణం నెలకొంది. స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పుల్లూరు గ్రామంలో 1050 మీటర్ల పొడవునా 6 సిసి రోడ్లు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూ రైనట్లు వెల్లడించారు.గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేకం గా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

చండ్రగూడెం సిసి రోడ్లు నిర్మాణానికి భూమిపూజ: పల్లెపండుగ కార్యక్రమంలో భాగం గా మండలంలోని చండ్రగూడెం గ్రామం లో రూ.52 లక్షల వ్యయంతో 1113 మీటర్ల మేర 4 సిమెంట్ రోడ్లు నిర్మాణా నికి మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం మండల వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5 కోట్లతో 9692.5 మీటర్ల పొడవునా 40 సిసి రహదారుల నిర్మాణాలు చేపట్టిన ట్లు వెల్లడించారు.మైలవరం మండలం లోని చంద్రాలలో 446 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.34లక్షలు, గణపవరంలో 464 మీటర్ల మేర 3 రహదారుల నిర్మాణానికి రూ.25.50 లక్షలు, కనిమెర్లతండాలో 165 మీటర్ల పొడవునా ఒక రహదారి నిర్మాణానికి రూ.8 లక్షలు, కీర్తిరాయని గూడెంలో 198 మీటర్ల పొడవునా ఒక రహదారి నిర్మాణానికి రూ.10లక్షలు, మొర్సుమిల్లిలో 722 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.32.50 లక్షలు, మైలవరం మేజర్ పంచాయతీ లో 2964.50 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.1.60 కోట్లు, పొందుగలలో 865 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.39 లక్షలు, పుల్లూరులో 1050 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు,సీతారాం పురం తండాలో 165 మీటర్ల పొడవునా ఒక రహదారి నిర్మాణానికి రూ.8 లక్షలు, తోలుకోడులో 376 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.19 లక్షలు, ఎదురుబీడెంలో 160 మీటర్ల పొడవునా ఒక రహదారి నిర్మాణానికి రూ.9 లక్షలు, వెల్వడంలో 1004 మీటర్ల పొడవునా 5 రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు కృష్ణప్రసాద్ వెల్లడించారు.నాణ్యత ప్రమాణాలతో ఈ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనురాధ, మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ,ఎన్డీఏ కూటమి నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

గుడివాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాకముందు.. భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తానని వాగ్దానం చేశారు కానీ నేటివరకు కార్యరూపం దాల్చలేదని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ విమర్శించారు. మంగళవారం స్థానిక గౌరీ శంకర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వాళ్ళ బాధల్ని వ్యక్తపరిచారు కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుకనే ఆ పథకాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించడానికి కూడా తగిన చర్యలు చేపట్టాలని భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కొత్తవాళ్ళకి కార్డులు ఇవ్వడం సమస్యలు పరిష్కరించటం చేయాలనీ లేకపోతే భవన కార్మికులు ఆందోళన ఉధృతం చేస్తామని కార్మికులు తెలియజేస్తామనీ, ఈ క్రమంలో ఈనెల 17 తారీఖు ఉదయం స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కి మెమొరాండం ఇవ్వాలనీ మన జిల్లా సంఘం పిలుపు

నిచ్చిందని, అందులో భాగంగా కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఓలేటి సీతారామయ్య, తాపీ మేస్త్రి తంబి, మూడెడ్ల నారాయణ, తాపీ మేస్త్రి రమేష్ బాబు, తాపీ మేస్త్రి పండు ఇతర భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతర కృషి : మాజీ ఎమ్మెల్యే రావి

● గుడివాడ రూరల్ మండలంలో పల్లె పండగలో పాల్గొన్న కూటమినేతలు..

● 20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూటమినేతలు

గుడివాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు. గుడివాడ రూరల్ మండలం దింటకూరు, నూజేళ్ల గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు కూటమి నేతలతో కలిసి రావి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో రావి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు. రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాము పని చేస్తున్నారనీ.. ఈ క్రమంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ప్రజలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, ఎంపిడిఓ విష్ణుప్రసాద్, టీడీపీ నేతలు గోర్జి సత్యనారాయణ, కొడాలి

రామరాజు, వీరవరపు వంశీ , డి.ఈ. బి. రావి, ఏ.ఈ. వి. సూరిబాబు, ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ. అట్లూరి వెంకటేశ్వరావు, దింటకుర్రు గ్రామ టిడిపి నాయకులు మెండం వీర్రాజు, పోనుకుమాటి విజయ్, మేడేపల్లి వెంకటేశ్వరరావు, ఆకునూరు స్వామి, నూజేళ్ల టిడిపి నాయకులు గోగులమూడి నాగరాజు, కొదమల జాకబ్, రేమల్లి విన్ను, పొట్లూరి రాధాకృష్ణ, సుభాని, సింగవరపు సుబ్బారావు, మండల పరిధిలోని టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బిజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..

● సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించిన కార్యకర్తలకు ధన్యవాదాలు.. సూరే గాంధీ

కార్యక్రమాలు ముమ్మరంగా జరిగాయనీ, మన ప్రాంతానికి వచ్చేసరికి అనుకోని వరదల వల్ల కొంత జాప్యం జరిగిందని మళ్లీ కొంత సమయం ఇస్తే మళ్లీ సభ్యత కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేస్తామని పేర్కొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బిజెపి కార్యకర్తకి భారతీయ జనతా పార్టీలో చేరిన ప్రతి సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని, ప్రతి కుటుంబం సొంత ఇంట్లో నివసించాలన్న కోరికను నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారని అందుకు అనుగుణంగా ఇల్లు లేని నిరుపేదలు ఎవరన్నా ఉంటే కచ్చితంగా మంజూరు అవుతున్నాయని ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలనీ రేషన్ కార్డు లేని వారు కూడా ఎవరైనా ఉంటే కొత్తగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. నిరుద్యోగ యువత ముఖ్యంగా మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిపుష్టి నిమిత్తం అనేక పథకాల ద్వారా పారిశ్రామిక వాదులుగా రూపుదిక్కునేందుకు కేంద్రం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటిల్లో సబ్సిడీతో కూడిన పథకాలు కూడా ఉన్నాయని వాటిని బ్యాంకుల ద్వారా ఎటువంటి హామీ లేకుండా రుణాలు మందులు చేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబం ఈ పథకాలను ఉపయోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూరే గాంధీ కోరారు.

గుడివాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం నేటితో ముగుస్తుందనీ మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) తెలియజేశారు. స్థానిక కార్మిక నగర్ ఏరియాలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ సుభాని ఆధ్వర్యంలో జరిగిన సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సూరే గాంధీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత 45 రోజుల నుంచి సభ్యత

ఆరుద్ర శత జయంతిని జయప్రదం చేయండి : సాహితీ స్రవంతి

గుడివాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : ఈనెల 27 (ఆదివారం) ఆరుద్ర శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తునట్లు సాహితీ స్రవంతి గుడివాడ గౌరవ అధ్యక్షుడు లంకా సురేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఆరుద్ర శత జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కంగారు మోహన్, కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యజీ, సత్యం లు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, మేధావులు, సాహితీ ప్రియులందరూ పాల్గొనాలనీ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, సిఐటియు జిల్లా

ఉపాధ్యక్షులు ఆర్.సి.పి రెడ్డి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, సభ్యులు యలమర్తి కోటేశ్వరరావు, వసుధ బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ కప్పుల్స్ గుడివాడ వారి ఆధ్వర్యంలో '7'వ జత నేత్రాల సేకరణ

గుడివాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) : వాసవీ క్లబ్ కప్పుల్స్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ఏడవ (7)వ జత నేత్రాల సేకరణ జరిగింది. సోమ వారం రాత్రి విజయవాడ భవానిపురం వాస్తవ్యుడు చేబ్రోలు వెంకట్ నారాయణ గుండెపోటుతో మ-రణించారు. వయసు 40సం.. ఈ వార్త తెలిసిన వెంటనే విజయ వాడ ఏలూరు రోడ్ లో మహాంకాళీ బ్యాగ్స్ వర్క్ షాప్ మహాంకాళీ నరసింహారావు (మేనమామ) వారి కుటుంబ సభ్యుల్ని ఒప్పించి నేత్రదానం ప్రోత్సాహకులైన గాదె మోహన్ బాబు కి తెలియజేయగా ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ టెక్నీషియన్ సాయి ద్వారా కార్నియాలను సేకరించడం జరిగింది. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యుల్ని క్లబ్ అధ్యక్షుడు నీలిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి పెదమలు లక్ష్మీనారాయణ (బాబ్జి), కోశాధికారి పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, క్లబ్ పూ-ర్వపుధ్యక్షులు బచ్చు మురళీ తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

In the Court of the XIIth Additional District Judge At Vijayawada
M.V.O.P. No. 251/2023
Between :-
S. Meganath ... Petitioner
And
1). K. Akarsh
2). Dr. P. Uma Devi
3). The New India Assurance Company Ltd., Rep. by its Branch Manager, Vijayawada.
4). Mahamkali Sridevi
5). Chennoju Jaya Prada
6). Suroju Satyavathi
... Respondents

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 6వ ప్రతివాదికి వంపిన నోటీసు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు 29-11-2024 తేదీ ఉదయం గం. 10-30 ని.లకు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో నదరు దావా ప్రొసీడింగ్స్ మీ వరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది : 29-11-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
S. నారాయణరావు
సి.హెచ్. నాగరాజు
యమ్. శ్రీలత
కె. నాగేంద్ర
I. విజయ దుర్గ
చల్లవల్లి అరవింద్
అడ్వకేట్స్
విజయవాడ.
15-10-2024

In the Court of the XIIth Additional District Judge At Vijayawada
M.V.O.P. No. 251/2023
Between :-
S. Meganath ... Petitioner
And
1). K. Akarsh
2). Dr. P. Uma Devi
3). The New India Assurance Company Ltd., Rep. by its Branch Manager, Vijayawada.
4). Mahamkali Sridevi
5). Chennoju Jaya Prada
6). Suroju Satyavathi
... Respondents

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 2వ ప్రతివాదికి వంపిన నోటీసు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు 29-11-2024 తేదీ ఉదయం గం. 10-30 ని.లకు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో నదరు దావా ప్రొసీడింగ్స్ మీ వరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది : 29-11-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
S. నారాయణరావు
సి.హెచ్. నాగరాజు
యమ్. శ్రీలత
కె. నాగేంద్ర
I. విజయ దుర్గ
చల్లవల్లి అరవింద్
అడ్వకేట్స్
విజయవాడ.
15-10-2024

In the Court of the VIIth Additional District Judge At Vijayawada
M.V.O.P. No. 126/2024
Between :-
V. Tirumala
V. Sai Venkat
V. Jyothi
V. Ramanamma
... Petitioners
And
1). A. Babu
2). N. Ashok Kumar
3). Shriram General Insurance Company Limited, Rep. by its Branch Manager, Vijayawada.
... Respondents

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో 1వ ప్రతివాదికి వంపిన నోటీసు అందకపోవటం వలన పైన తెలిపిన కోర్టు నందు 8-11-2024 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో నదరు దావా ప్రొసీడింగ్స్ మీ వరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది : 8-11-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
S. నారాయణరావు
సి.హెచ్. నాగరాజు
యమ్. శ్రీలత
వాదుల తరపున అడ్వకేట్స్
విజయవాడ.
సెల్ నెం. 7032390383
15-10-2024

IN THE COURT OF THE HON'BLE VII ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA
F.D.P. No. 04 of 2024 IN I.A. No. 477 of 2024
IN
O.S. No. 1177 of 2006
Between :-
R.K. Mahesh (Died), Rep. by His LRs and Others ... Petitioners
AND
1. G.S.H. Prasad, S/o. Krishnaiah, Hindu, Aged : 53 Years, Properties/Business, R/o. D.No. 27-6-29, Prakasam Road, Governorpet, Vijayawada-2. ... (Respondent No. 1)
2. M/s. Associated Automotives Sales Private Limited, Rep. by its Authorized Signatory, P.D. Prasad, S/o. Varahala Rao, R/o. D.No. 27-6-29, Prakasam Road, Vijayawada. ... (Respondent No. 2)
3. M/s. Associated Auto Service Private Limited, Rep. by its Authorized Signatory, Syed Usman, S/o. Adam, R/o. D.No. 27-6-29, Prakasam Road, Vijayawada. ... (Respondent No. 3)

NOTICE THROUGH PUBLICATION

To
M/s. Associated Automotives Sales Pvt. Ltd., Rep. by its Authorized Signatory, P.D. Prasad, S/o. Varahala Rao, R/o. D.No. 27-06-29, Prakasam Road, Vijayawada-520 002. ... (Respondent No. 2)

Whereas, the above-named Petitioners who are the Owners of the Suit Schedule Property have instituted F.D.P. No. 04 of 2024 IN I.A. No. 477 of 2024 IN O.S. No. 1177 of 2006 against the aforementioned Respondents praying the Hon'ble VII Addl. Civil Judge (Senior Division) , Vijayawada for grant of mesne profitsalong with its interest from the date of suit till realization and other reliefs there under. Accordingly, the Hon'ble Court has issued notices/summons to the said Respondents and subsequently, Respondents No. 1 and No. 3 appeared before the Hon'ble Court through their Advocates, however, even after serving notices/summons to the Respondent No. 2 by Nazarat, the Respondent No. 2 has filed to appear before the Hon'ble Court.

Therefore, the Respondent No. 2 is hereby directed by the Hon'ble Court to appear before it on 28-10-2024 at 10-30 A.M. Personally or through His Advocate failing which the case will be heard and decided ex-parte in accordance with law.

(By Order of the Court)
Tatapudi Ramesh Babu
Advocate for Petitioners
Patamata, Vijayawada. Cell : 9849952455
15-10-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188